
E-KABURU E-PAPER

# ఈ-కబురు

ఎల్లప్పుడూ విశ్వసనీయ సమాచారం

@ekaburu.com

(తేదీ) 01-05-2025 (వారం) గురువారం హైదరాబాద్ పేజీలు–6 e-kaburu.com



గ్రూప్-1 పరీక్షలు తెలుగులో రాసిన వారి వివరాలివ్వండి.. టీజీపీఎస్సీకి హైకోర్టు » 3లో

## ఇంటి కింద బంకర్.. ప్రభుత్వ సెక్యూరిటీ: హాఫీజ్ సయీద్ నివాసం ఇలా..!



**లష్కరే తోయిబా చీఫ్ హాఫీజ్ సయీద్ లాహోర్‌లో అత్యంత రద్దీగా ఉండే ప్రాంతంలో బహిరంగంగా జీవిస్తున్నట్లు కథనాలు బయటకు వస్తున్నాయి.**

ఈ కబురు: పహల్గాంలో పర్యాటకులపై జరిపిన పాశవిక దాడి వెనక లష్కరే తోయిబా హస్తం ఉన్నట్లు ఇప్పటికే పలు కథనాలు వెలువడ్డాయి. ఈ దాడికి పాల్పడింది 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టీఆర్ఎఫ్)' ముష్కరులే అయినా.. దీనికి కర్త, కర్మ, క్రియ మాత్రం లష్కరే తోయిబా చీఫ్, భారత మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది హాఫీజ్ సయీద్ అని నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి. ఈ పరిణామాల వేళ హాఫీజ్‌కు సంబంధించి ఓ సంచలన వార్త వెలుగులోకి వచ్చింది. అతడు పాక్‌లో ప్రభుత్వ భద్రత మధ్య బహిరంగంగా జీవిస్తున్నట్లు తెలుస్తోంది. ఈమేరకు ఓ ఆంగ్ల మీడియా తమ కథనంలో వెల్లడించింది. » 3లో

# అసెంబ్లీకిరాని కేసీఆర్ కు ప్రతిపక్ష హోదా ఎందుకు?



- తెలంగాణ ఇచ్చినందుక విలనా?
- బీఆర్ఎస్ సభకు పూర్తిగా సహకరించాం
- అధికారం ఆదాయం ఉంటేనే పనిచేస్తారా.?
- సభకు రాని నీకు ప్రతిపక్ష హోదా ఎందుకు.?
- అధికారం ఆదాయం ఉంటేనే పనిచేస్తారా.?
- 65 లక్షల జీతం తీసుకున్నరు బంగ్లా తీసుకున్నరు

**ప్రతిపక్ష నేత పాత్ర ఎందుకు పోషించడం లేదు : రేవంత్ రెడ్డి**

**కేసీఆర్ తన ప్రసంగంలో నా పేరు ఎక్కడా ప్రస్తావించే ధైర్యం చేయలేదు**

**పదేళ్లు మాదే అధికారం.. ఫామ్హౌ జ్లోనే కేసీఆర్ చరిత్ర పరిసమాప్తం:రేవంత్ రెడ్డి**

ఈ కబురు,హైదరాబాద్ : గులాబీ పార్టీ అధినేతపై సీఎం రేవంత్ రెడ్డి మరోసారి నిప్పులు చెరిగారు. బుధవారం రవీంద్రభారతిలో జరిగిన 892వ బసవేశ్వర జయంతి వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కాంగ్రెస్ ను విలన్ అనడాన్ని తీవ్రంగా తప్పు పట్టారు. ఏడు దశాబ్దాల కలను నెరవేరుస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చినందుకు కాంగ్రెస్ విలన్ అయిందా? మరెందుకు విలన్ అయిందో చెప్పాలని నిలదీశారు. తాము బీఆర్ఎస్ సభకు సంపూర్ణంగా సహకరించామని, ఎప్పుడో ఒకనాడు సభ పెట్టుకొని ఇష్టం వచ్చినట్టు మాట్లాడటం కాదని.. ప్రతిపక్ష హోదా ఇచ్చిన ప్రజల్లోకి వెళ్ళి అప్పుడు మాట్లాడాలని తెలిపారు. గత ప్రభుత్వ పథకాలు ఆగిపోయాయని అంటున్నారని.. రైతుబంధు, రుణమాఫీ, ప్రజాపాలన ఆగిందా అని ప్రశ్నించారు. తాము సంక్షేమం, అభివృద్ధిపై దృష్టి పెట్టామని అవి కేసీఆర్ కు కనబడటం లేదా అని నిలదీశారు. తాము ఇంకా పదేళ్ళు అధికారంలో ఉంటామని, కేసీఆర్ అదే ఫాంహౌసుకు అంకితం అవుతారని ఎద్దేవా చేశారు. వరంగల్ సభతో పాపాలు కడుక్కోవాలని ఆయన చూసినట్టు ఉన్నారని, కాని చేసిన పాపాలు ఊరికే పోవని.. ఇంకా అనుభవించాల్సింది ఉందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తరువాయి 2లో

## 2025 సీజన్ తర్వాత ఐపీఎల్‌కు ధోనీ రిటైర్మెంట్ ప్రకటించాలి

» 6లో



## పంజాబ్ ఆరో విజయం.. ప్లే ఆఫ్స్ రేసు నుంచి చెన్నై ఔట్

» 6లో



## దాదాపు లక్ష.. కార్ల విక్రయాల రికార్డ్

» 4లో



## కవ్వింపుల వేళ.. పాక్ సైన్యానికి భారత్



**పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని గిల్గిత్, స్కర్దు తదితర ప్రాంతాలకు విమాన సర్వీసులను పాకిస్థాన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌లైన్స్ రద్దు చేసింది.**

ఈ కబురు: పహల్గాం ఉగ్రదాడి తర్వాత నియంత్రణ రేఖ వెంబడి పాకిస్థాన్ కవ్వింపు చర్యలకు పాల్పడుతూనే ఉంది. ఈ క్రమంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. పాకిస్థాన్, భారత్‌కు చెందిన మిలిటరీ ఆపరేషన్స్ డైరెక్టర్ జనరల్లు హాట్‌లైన్‌లో మాట్లాడుకున్నారు. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తూ పాక్ సైన్యం కాల్పులకు పాల్పడుతున్న విషయాన్ని ప్రస్తావించిన భారత్.. దాయాది దేశాన్ని హెచ్చరించినట్లు రక్షణశాఖ వర్గాలు వెల్లడించాయి. » 3లో

## రబీ ధాన్యం కొనుగోలుకు.. 15,000 వేల కోట్లు

ఈ కబురు,హైదరాబాద్:

- యాసంగి లోను రికార్డ్ స్థాయిలో ధాన్యం దిగుబడి
- 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు సర్కార్ రెడీ
- 127 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి అంచనా
- 8,381 కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



» 6లో

యాసంగిలో పండిన పంటను కొనుగోలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం 15,000 కోట్లు విడుదల చేసిందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. ధాన్యం దిగుబడిలో ఖరీఫ్ సీజన్ లో యావత్ భారతదేశంలోనే రికార్డు సృష్టించిన తెలంగాణా రాష్ట్రం రబీ సీజన్ లోనూ అదే రికార్డు సృష్టించ బోతుందని ఆయన పేర్కొన్నారు. తరువాయి 2లో

## పదో తరగతిఫలితాల్లో 92.78 శాతం ఉత్తీర్ణత



- జూన్ 3 నుంచి సప్లిమెంటరీ పరీక్షలు
- 94.26 శాతం మంది బాలికలు ఉత్తీర్ణత
- గురుకులాల్లో 98.7 శాతం మంది ఉత్తీర్ణత
- ప్రైవేటు పాఠశాలలు 94.21 శాతం ఉత్తీర్ణత

ఈ కబురు,హైదరాబాద్ : తెలంగాణ టెన్త్ ఫలితాలను సీఎం రేవంత్‌రెడ్డి విడుదల చేశారు. రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పలువురు మంత్రులతో కలిసి సీఎం విడుదల చేశారు. ఫలితాల్లో 92.78 శాతం ఉత్తీర్ణత నమోదైంది. గతేడాది కంటే ఈసారి 1.47 శాతం అధికంగా ఉత్తీర్ణత నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఈ ఫలితాల్లోనూ బాలికలే పైచేయి సాధించారు. 94.26 శాతం » 2లో

## కులగణనపై కేంద్రం కీలక నిర్ణయం



**వచ్చే జనాభా లెక్కలలోనే కులగణనను చేర్చుతామని కేంద్రం వెల్లడించింది.**

ఈ కబురు: దేశంలో కులగణనకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే జనాభా లెక్కల్లోనే దీనిని చేర్చుతామని కేంద్రం ప్రకటించింది. కులగణన పేరుతో కాంగ్రెస్ సర్వే చేయించిందని, ఆయా రాష్ట్రాల్లో చేపడుతున్న సర్వేల్లో పారదర్శకత లేదని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. నేడు కేంద్ర కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలకు సంబంధించిన వివరాలను మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ (సీసీపీఏ) ను సూపర్ కేబినెట్‌గా వ్యవహరిస్తారు. నేడు జరిగిన భేటీలో కులగణనకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. కులగణన అంశం కేంద్రం పరిధిలోకి వస్తున్నప్పటికీ.. కొన్ని రాష్ట్రాలు మాత్రం సర్వేల పేరుతో వాటిని నిర్వహించాయన్నారు. ముఖ్యంగా విపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో రాజకీయ కారణాల వల్ల వాటిని చేపట్టారని విమర్శించారు. తదుపరి దేశవ్యాప్తంగా చేపట్టే జనాభా లెక్కల ప్రక్రియలో కులగణనను చేర్చి పారదర్శకంగా చేపట్టాలన్నదే మోదీ ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. » 2లో

## కులగణనలో తెలంగాణ రోల్ మోడల్: రాహుల్ గాంధీ




» 2లో

## ప్రతిపక్షాలకు కేంద్రం ఝలక్.. పక్కా స్ట్రాటజీ ప్రకారమే కులగణన తెరపైకి !



» 3లో

## జాతీయ భద్రతా సలహా బోర్డు ఛైర్మన్‌గా అలోక్ జోషి



**జాతీయ భద్రతా సలహా బోర్డు ఛైర్మన్‌గా 'రా' మాజీ చీఫ్ అలోక్ జోషిని కేంద్రం నియమించింది**

ఈ కబురు: పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. తాజాగా జాతీయ భద్రతా సలహా బోర్డును పునర్వ్యవస్థీకరించింది. అలాగే 'రా' మాజీ చీఫ్ అలోక్ జోషిని ఆ బోర్డు ఛైర్మన్‌గా నియమించింది. ఈ ఘటన వేళ ఈ నియామకం జరగడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఆయనతో పాటు ఆరుగురు సభ్యులు ఉన్నారు. » 2లో

మొదటి పేజీ తరువాయి

# పదో తరగతిఫలితాల్లో 92.78 శాతం ఉత్తీర్ణత



మంది బాలికలు ఉత్తీర్ణత కాగా.. 91.32 శాతం మంది బాలురు పాసయ్యారు. అత్యధికంగా గురుకుల పాఠశాలల్లో 98.7 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా.. ప్రైవేటు పాఠశాలల్లో 94.21 శాతం విద్యార్థులు పాసయ్యారు. ఈసారి సబ్జెక్టుల వారీగా మార్కులు, గ్రేడ్లను ఎస్ఎస్సీ బోర్డు ఇచ్చింది. తెలంగాణ విద్యార్థులు ఎప్పుడెప్పుడాని ఎదురుచూస్తున్న పదో తరగతి ఫలితాలు వచ్చేశాయి. రవీంద్రభారతిలో బుధవారం మధ్యాహ్నం రెండున్నర గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి విడుదల చేశారు. ఈ ఏడాది 92.78 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించింది. గతేడాది కంటే 1.47 శాతం అధికం అన్నమాట. గురుకులాల్లో 98.7 శాతం మంది ఉత్తీర్ణత సాధించగా, ఆశ్రమ పాఠశాలల్లో 95శాతంగా ఉంది. ప్రైవేటు పాఠశాలలు 94.21 శాతం ఉత్తీర్ణత సాధించింది. గతేడాది కంటే ఇది నాలుగు శాతం ఎక్కువ. ఈసారి గ్రేడింగ్‌తోపాటు విద్యార్థుల మార్కులను విడుదల చేసింది ప్రభుత్వం. ఈ ఫలితాల్లో బాలికలదే హవా కొనసాగింది. 99.29 శాతంతో మహబూబాబాద్ జిల్లా మొదటి స్థానంలో నిలిచింది. 99.09 శాతంతో సంగారెడ్డి జిల్లా రెండో స్థానం సాధించింది. 73.97 శాతంతో వికారాబాద్ జిల్లా చివరి స్థానంతో సరిపెట్టుకుంది. జూన్ 3 నుంచి 13 వరకు పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలు జరగనున్నాయి. ఈ పరీక్షల కోసం దరఖాస్తుల స్వీకరణ మే 17 వరకు ఉండనుంది. విద్యార్థుల మెమోలలో సబ్జెక్టుల వారీగా ఉన్నాయి. గ్రేడ్‌ల పలు ఎంట్రన్స్ పరీక్షలకు వెయిటేజికి ఇబ్బందిగా మారకుండా మళ్లీ మార్కుల పద్ధతి తీసుకొచ్చింది. ఈ ఏడాది మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు పదో తరగతి పరీక్షలు జరిగాయి. దాదాపు 5 లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరయ్యారు. ఫలితాలను విద్యార్థులు ఈ కింది వెబ్ పోర్టల్‌లో చూడవచ్చు. మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు పరీక్షలు జరిగాయి. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 5,09,403 మంది విద్యార్థులు హాజరయ్యారు. అందులో 2,58,895 మంది బాలురు కాగా, 2,50,508 మంది బాలికలు ఉన్నారు. 2,650 కేంద్రాల్లో ఈ పరీక్షలు జరిగాయి. మొత్తం ఆరు సబ్జెక్టులు ఉండనున్నాయి. అందులో రాత పరీక్షకు 80 మార్కులు, ఇంటర్నల్ కు 20 మార్కులు ఓవరాల్ గా సబ్జెక్టుకు 100 మార్కులన్న మాట.

హిందీ సబ్జెక్టుకు రాత పరీక్షలో 16 కాగా, పాస్ మార్కులు 20గా ఉంది. సబ్జెక్టులకు పాస్ మార్కులు 35. ఈ ఏడాది టెన్త్‌లో ఇంటర్నల్స్ రద్దు చేయాలని ఆలోచన చేసింది. ప్రభుత్వం నిర్ణయం ఆలస్యం కావడంతో కంటిన్యూ చేశారు. వచ్చే ఏడాది నుంచి ఇంటర్నల్స్ ఉండవన్నది అధికారుల మాట.

జూన్ 3 నుంచి సప్లిమెంటరీ పరీక్షలు

పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 3 నుంచి 13వ తేదీ వరకు జరగనున్నాయి. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు జరుగుతాయని ఎస్ఎస్సీ బోర్డు ప్రకటించింది. ఫీజు చెల్లింపునకు తుది గడువు మే 16గా నిర్ణయించారు. రీకౌంటింగ్, రీ వెరిఫికేషన్‌కు మే 15వరకు అవకాశం కల్పించారు. ఇందుకోసం సబ్జెక్టుకు రూ.500 చొప్పున చెల్లించి రీకౌంటింగ్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. సబ్జెక్టుకు రూ.వెయ్యి చొప్పున చెల్లించి రీవెరిఫికేషన్‌కు దరఖాస్తుకు అవకాశం కల్పించారు.

ఒక్క విద్యార్థీ పాస్ కాని పాఠశాలలు రెండు

ఈ ఏడాది రెండు ప్రైవేటు పాఠశాలల్లో ఒక్క విద్యార్థి కూడా పాస్ కాలేదు. ఈ ఫలితాల్లో మహబూబాబాద్ జిల్లాలో అత్యధికంగా 99.29శాతం ఉత్తీర్ణత నమోదు కాగా.. వికారాబాద్‌లో అతి తక్కువగా 73.97శాతం ఉత్తీర్ణత నమోదైంది.

మొదటి పేజీ తరువాయి

# అసెంబ్లీకిరాని కేసీఆర్ కు ప్రతిపక్ష హోదా ఎందుకు?

మొదటి పేజీ తరువాయి



## సీఆర్‌కు నా పేరు తీయడానికి కూడా ధైర్యం రాలేదు: సీఎం రేవంత్ రెడ్డి

మాజీ సీఎం కేసీఆర్‌కు సభ మొత్తంలో తన పేరు ఎత్తడానికి కూడా ధైర్యం రాలేదని సీఎం రేవంత్ రెడ్డి షాకింగ్ కామెంట్లు చేశారు. దాన్ని బట్టి కాంగ్రెస్ కార్యకర్తల బలం ఏంటో అర్థం చేసుకోవాలన్నారు. ఎక్కడైనా ఎవరైనా ప్రభుత్వం నుండి జీతం తీసుకుంటూ ఇంట్లో నుండి కాలు కదపకుండా అన్ని వసతులు అనుభవిస్తున్నారా అని ప్రశ్నించారు. 16నెలలుగా కేసీఆర్ ఇంట్లో కూర్చుని జీతం తీసుకుంటున్నారని విమర్శించారు. కేసీఆర్ పిల్లలను అసెంబ్లీకి పంపిస్తున్నామని అంటున్నారని మరి పిల్లలను పంపిస్తే మీరెందుకు ప్రతిపక్ష నాయకుడిగా ఉండాలని ప్రశ్నించారు. పార్టీ అధ్యక్షుడిగా ఎందుకు ఉండాలని అన్నారు. మీరెవరు? సభకు రాకుండా మమ్మల్ని ప్రశ్నించే నైతిక హక్కు మీకు ఉందా అని నిలదీశారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను మొదటి 10 సంవత్సరాలు కోతుల గుంపుకు అప్పజెప్పినట్టు అయిందని మండిపడ్డారు. తాను చెడ్డ కోతి వనమంతా చెడించె అన్నట్టు కేసీఆర్ కుటుంబం మొత్తం కలిసి ఈ తెలంగాణ మీద పడి దోచుకున్న మాట వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. మాట ఇస్తే వందశాతం చేసి తీరతానని, ఈ మాట నెరవేర్చలేదని శత్రువులు కూడా తనమీద ఆరోపణలు చేయలేదని రేవంత్ స్పష్టం చేశారు.

వరంగల్ సభలో కేసీఆర్ నా పేరెత్తే ధైర్యం చేయలేదు: రేవంత్ రెడ్డి

బీఆర్ఎస్ రజతోత్సవ సభపై సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. సభకు ఎన్ని బస్సులు అడిగినా ఇవ్వాలని చెప్పానన్నారు. ఎందుకంటే ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం కూడా బలంగా ఉండాలని చెప్పారు. సభలో కాంగ్రెస్ పార్టీపై కేసీఆర్ విషం కక్కారే తప్ప..ప్రజా సమస్యలను ఎక్కడా ప్రస్తావించ లేదన్నారు. కేసీఆర్ కళ్లల్లో..మాటల్లో అనువణువు విషం కనిపించిందన్నారు. కేసీఆర్ ఒక్క ప్రజా సమస్యను అయినా ప్రస్తావించారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేగాకుండా వరంగల్ సభలో ఎక్కడా కూడా తన పేరు ఎత్తే ధైర్యం చేయలేదన్నారు రేవంత్. కాంగ్రెస్ కార్యకర్తల ధైర్యం ఏంటో తెలుసన్నారు రేవంత్. వరంగల్ సభతో చేసిన పాపాలు పోతాయని కేసీఆర్ అనుకున్నాడు కానీ..కేసీఆర్ ఇంకో పాపం చేశారని ఫైర్ అయ్యారు రేవంత్. కాంగ్రెస్ పార్టీని విలన్ అని కొత్త తప్పు చేశారన్నారు. కాంగ్రెస్ ఎందుకు విలన్ అయితది కేసీఆర్..తెలంగాణ ఇచ్చినందుకు విలనా.? పదేళ్లు రాష్ట్రాన్ని దోచుకుని ఇపుడు విలన్ అంటారా అని మండిపడ్డారు రేవంత్. కేసీఆర్ రూ. 65 లక్షల జీతం, కారు తీసుకుని ఫామ్ హౌజ్ లో పడుకుండు : రేవంత్ రెడ్డి ప్రతిపక్షపాత్ర పోషించకుండా తమను ప్రశ్నించే అర్హత కేసీఆర్ కు లేదన్నారు సీఎం రేవంత్. 16 నెలల నుంచి అసెంబ్లీకి రాకుండా 60 లక్షల జీతం తీసుకుని ఫామ్ హౌజ్ లో పడుకున్నారని ధ్వజమెత్తారు రేవంత్. ప్రభుత్వ బంగ్లా తీసుకుని..కారు తీసుకుని ఎందుకు ప్రతిపక్షా పాత్ర పోషించడం లేదన్నారు. ప్రతిపక్ష పాత్ర పోషించకుండా కేసీఆర్ ఫామ్ హౌజ్ లోనే ఎందుకుంటున్నారని ప్రశ్నించారు. ప్రజలు కష్టాల్లో ఉంటే కేసీఆర్ ఎందుకు వాళ్ల దగ్గరకు వెళ్లడం లేదన్నారు. గత ప్రభుత్వం తెచ్చిన ఏ పథకం ఆగిపోయిందో కేసీఆర్ చెప్పాలన్నారు రేవంత్. పెన్షన్లు ఆగిపోయాయా? రైతుబంధు ఆగిపోయిందా? ఫీజు రీయింబర్స్ మెంట్స్ నిలిచిపోయాయా? కేసీఆర్ చర్చకు రావాలి.? కేసీఆర్ కళ్లల్లో మాటల్లో విషం కనిపించిందన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇస్తే పదేళ్లు అధికారం అనుభవించి ఇపుడు విలన్ అంటున్నారు అని రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశా

పదేళ్లు మాదే అధికారం.. ఫామ్ హౌజ్ లోనే కేసీఆర్ చరిత్ర పరిసమాప్తం: రేవంత్

మాజీ సీఎం కేసీఆర్ పై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారం, ఆదాయం ఉంటేనే పనిచేస్తారా అంటూ ఫైర్ అయ్యారు. తెలంగాణలో పదేళ్లు తామే అధికారంలో ఉంటాం....కేసీఆర్ పదేళ్లు ఫామ్ హౌజ్ లోనే ఉంటారు..ఆ తర్వాత ఆయన చరిత్ర అక్కడే పరిసమాప్తం అవుతుందని ధ్వజమెత్తారు రేవంత్. కేసీఆర్ మాటల్లో, కళ్లలో విషం కనిపిస్తోందన్నారు. ప్రతిపక్షపాత్ర పోషించకుండా తమను ప్రశ్నించే అర్హత లేదన్నారు రేవంత్. అసెంబ్లీకి రాకుండా ఫామ్ హౌజ్ లోనే ఉంటూ ఏం సందేశం ఇస్తున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ తెలంగాణ ఇస్తే పదేళ్లు అధికారం అనుభవించి..ఇపుడు విలన్ అంటారా అని కేసీఆర్ ప్రశ్నించారు రేవంత్.

### రేవంత్ కీలక కామెంట్స్

బీఆర్ఎస్ సభకు ఎన్ని బస్సులు అడిగినా ఇవ్వాలని చెప్పినా

ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం కూడా బలంగా ఉండాలి

కేసీఆర్ సభలో ఒక్క ప్రజాసమస్యను అయినా ప్రస్తావించారా

65 లక్షల జీతం తీసుకున్నరు బంగ్లా తీసుకున్నరు

ప్రతిపక్ష నేత పాత్ర ఎందుకు పోషించడం లేదు

సభకు రాని నీకు ప్రతిపక్ష హోదా ఎందుకు.?

ప్రతిపక్ష పాత్ర పోషించకుండా ఫామ్ హౌజ్ లో ఎందుకున్నరు.?

సభకు రాని నీకు ప్రశ్నించే అర్హత ఎక్కడిది.?

మీరు ప్రవేశ పెట్టిన ఏ పథకం మా ప్రభుత్వంలో ఆగిపోయింది

ఫాంహౌజ్ లో పండుకుని ఏం సందేశం ఇస్తున్నరు.?

అధికారం ఆదాయం ఉంటేనే పనిచేస్తారా.?

ఆర్టీసీ బస్సుల్లో ఆడపిల్లలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నాం

పదేళ్లు మేమే అధికారంలో ఉంటాం..నువ్వు ఫాంహౌజ్ లోనే ఉండు

అక్కడే నీ రాజకీయ చరిత్ర సమాధి అవుతుంది

దేనిపైనా అయినా చర్చకు సిద్ధం..చర్చకు రా కేసీఆర్.

కేసీఆర్ మాటల్లో విషం కనిపిస్తుంది

ఆయన చూపుకు బలమే ఉంటే..మేం ఇపుడు ఇక్కడ ఉండేవాళ్ల కాదు

కేసీఆర్ ఫ్యామిలీ తెలంగాణ మీద పడి దోచుకున్నది నిజం కాదా?

కాంగ్రెస్ ఏ విధంగా విలన్ అయితది

తెలంగాణ ఇచ్చినందుక విలనా?

కేసీఆర్ తన ప్రసంగంలో నా పేరు ఎక్కడా ప్రస్తావించే ధైర్యం చేయలేదు

మంది పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వకుండా..మీ ఇంట్లో వాళ్లకు పదవులు ఇవ్వలేదా?

నేటి తరానికి బసవేశ్వరుడు ఒక స్ఫూర్తి

బసవేశ్వరుడు సంఘసంస్కర్త

సామాజిక వివక్షకు వ్యతిరేకంగా బసవేశ్వరుడు పోరాడారు

విప్లవకారుడు అంటే తుపాకులు పట్టుకోవాల్సిన అవసరం లేదు

విప్లవాత్మక మార్పు తెచ్చే ఎవరైనా విప్లవకారుడే

ప్రజల జీవన ప్రమాణాలు పెంచడం కోసం పనిచేస్తున్నాం

రాష్ట్రంలో ప్రజాపాలన అందిస్తున్నాం

మా ప్రజాప్రతినిధులందరూ బాధ్యతతో పనిచేస్తున్నారు

బీఆర్ఎస్ సభకు పూర్తిగా సహకరించాం

# కులగణనపై కేంద్రం కీలక నిర్ణయం



చెప్పారు. ఏప్రిల్ 2020లోనే జనాభా లెక్కలు చేపట్టాల్సి ఉన్నప్పటికీ.. కొవిడ్ కారణంగా వాయిదా పడిన విషయం తెలిసింది.

భారత్‌పాకిస్థాన్ సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ.. గత రెండు రోజులుగా దిల్లీలో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఇందులో భాగంగా మంగళవారం ప్రధాని మోదీ నేతృత్వంలో రక్షణమంత్రి, జాతీయ భద్రతా సలహాదారు, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్, త్రివిధ దళాధిపతులతో సమావేశం జరిగింది. నేడు భద్రతపై కేబినెట్ కమిటీ, అనంతరం రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ భేటీ జరిగింది.

మొదటి పేజీ తరువాయి

# రబీ ధాన్యం కొనుగోలుకు.. 15,000 వేల కోట్లు

మొదటి పేజీ తరువాయి



యాసంగిలో తెలంగాణా రైతాంగం 54.89 లక్షల ఎకరాలలో సాగు చేయగా 127 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అవుతుందని అంచనా వేస్తున్నామని ఆయన తెలిపారు. 70 లక్షల మెట్రిక్ టన్నుల మేర ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు గాను ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించుకున్నట్లు ఆయన ప్రకటించారు. బుధవారం హైదరాబాద్ ఎర్ర మంజిల్ పౌర సరఫరాల శాఖా కేంద్ర కార్యాలయం నుండి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ పై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్రంలోని కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వేరువేరు ప్రాంతాల నుండి వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు లు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ధాన్యం కొనుగోళ్లపై పౌర సరఫరాల శాఖా రూపొందించిన విధివిధానాలను రాష్ట్ర పౌర సరఫరాల శాఖా ముఖ్య కార్యదర్శి డి.ఎస్.చౌహాన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి వివరించారు.

ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆయా జిల్లాల కలెక్టర్ లతో మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియకు రానున్న 20 రోజులు అత్యంత కీలకమైనవని ఈ సమయంలో కలెక్టర్ లు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ అధికార యంత్రాంగాన్ని సమన్వయం చెయ్యాలని సూచించారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలులో ఎటువంటి అవాంతరాలు ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడైనా ఇబ్బందులు ఏర్పడితే కలెక్టర్ల దృష్టికి, పౌర సరఫరాల శాఖా ముఖ్య కార్యదర్శి డి ఎస్.చౌహన్ ను సంప్రదించి పరిష్కార చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**48 గంటల లోపు చెల్లింపులు**

ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల లోపు మద్దతు ధరను రైతుల ఖాతాలో జమ చేయడంతో పాటు సన్నాలకందించే బోనస్ చెల్లింపులకు ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ధాన్యం కొనుగోళ్లకు గాను ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 8,381 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు 13.71 కోట్ల గోనె సంచులు అందుబాటులో ఉంచామని మరో 3.79 కోట్ల గోనె సంచులు సమీకరిస్తున్నట్లు ఆయన వివరించారు. అయితే తేమ శాతాన్ని పరిశీలించిన మీదటనే రైతులకు గోనె సంచులు పంపిణీ చేయాలని ఆయన సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిలువ ఉంచేందుకు గోదాములు అందుబాటులో లేని చోట్ల నేరుగా రైస్ మిల్లులకు తరలించాలని ఆయన అధికారులను ఆదేశించారు. మధ్యంతర గోదాముల వసతి ఉన్న చోట్ల కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యాన్ని ఆయా గోదాములకు తరలించాలన్నారు. అవసరం అని భావించిన ప్రాంతాల్లో ఇప్పటికే పది లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని నిలువ ఉంచే సామర్థ్యం కలిగిన గోదాములను కేటాయించినట్లు ఆయన చెప్పారు

**బోనస్ డబ్బులు ఖతాల్లో జమ**

ఇప్పటికే 29 లక్షల మెట్రిక్ టన్నులకు పై బడి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు చేరిందని, సుమారు 2.55 లక్షల రైతుల నుండి 19.60 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు ఆయన వివరించారు కొనుగోలు చేసిన ధాన్యానికి ప్రభుత్వం అందించే మద్దతు ధర ప్రకారం 4,545.72 కోట్లు కాగా ఇప్పటి వరకు 2,289 కోట్లు రైతుల ఖాతాలో జమ చేశామని ఆయన తెలిపారు.

సన్నాలకు ప్రభుత్వం అందిస్తున్న బోనస్ మొత్తం 444.20 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధమౌతుందన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని 1,579 రైస్ మిల్లులను సీఎంఆర్ కోసం గుర్తించినట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే 45 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఆయా రైస్ మిల్లులకు కేటాయించినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

**తేమ శాతంకు డయ్యర్ లు మేలు**

వాతావరణంలో సంభవిస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు రైతాంగానికి తెలియ జెప్పేందుకు వీలుగా కొనుగోలు కేంద్రాలలో ప్రతి రోజు ఉదయం వాతావరణ సమాచారాన్ని వివరిస్తున్నట్లు మంత్రి ఉత్తమ్ చెప్పారు. అంతే గాకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మౌలిక సదుపాయాల కల్పనతో పాటుగా ఎండ వేడిమికి ఇబ్బంది పడే రైతులకు ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచామన్నారు. తేమ శాతాన్ని తెలియజెప్పే డయ్యర్ లను కొనుగోలు చేసిన కరీంనగర్ కలెక్టర్ ను ఆయన అభినందిస్తూనే మిగిలిన జిల్లాలలో కుడా ఇది అమలు పరుచాలన్నారు.

ధాన్యం నాణ్యతతో పాటు త్వరితగతిన కొనుగోలు ప్రక్రియ పూర్తి చేసేందుకు దోహదపడుతుందన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తరలించేందుకు వీలుగా వాహనాల ఏర్పాటు చేయడంతో పాటు హమాలీల సమస్యలను స్థానికంగానే పరిష్కరించాలని కలెక్టర్లకు సూచించారు. నిబంధనల మేరకు హార్వెస్టర్ల పనితీరును పరిశీలించడంతో పాటు బ్లోయర్ల పని తీరును గమనించాలని ఆయన అధికారులను ఆదేశించారు.

**రేషన్ కార్డు దరఖాస్తుల పరిశీలన**

కొత్తగా మంజూరు చేయనున్న తెల్ల రేషన్ కార్డుల కోసం లబ్దిదారులు పెట్టుకున్న దరఖాస్తులను సునిశితంగా పరిశీలిస్తున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. పరిశీలన పూర్తి అయిన వాటిని ఎప్పటికప్పుడు అప్డేట్ చెయ్యాలని ఆయన అధికారులను ఆదేశించారు.

మొదటి పేజీ తరువాయి

# జాతీయ భద్రతా సలహా బోర్డు ఛైర్మన్‌గా అలోక్ జోషి



భారత సైన్యంలో పనిచేసిన మాజీ అధికారులు ఎయిర్ మార్షల్ పీఎం సిన్హా, లెఫ్టినెంట్ జనరల్ ఏకే సింగ్, అడ్మిరల్ మోంటీ ఖన్నా, మాజీ ఐపీఎస్‌లు రాజీవ్ రంజన్ వర్మ, మన్మోహన్ సింగ్, మాజీ ఐఎఫ్ఎస్ బి.వెంకటేశ్ వర్మ సభ్యులుగా ఉన్నారు. భద్రతా వ్యవహారాలపై క్యాబినెట్ కమిటీ భేటీలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. దీంతో పాటు రాజకీయ, ఆర్థిక వ్యవహారాలపై క్యాబినెట్ కమిటీ సమావేశాలు కూడా జరిగాయి.

# కులగణనలో తెలంగాణ రోల్ మోడల్: రాహుల్ గాంధీ



ఈ కబురు: దేశం మొత్తం కులగణన చేస్తామని కేంద్రంలోని బీజేపీ సర్కార్ వెల్లడించిన సంగతి తెలిసిందే. కేంద్రం తీసుకున్న నిర్ణయంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణలో రేవంత్ ప్రభుత్వం చేసిన కులగణన దేశానికే ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. దేశవ్యాప్తంగా కులగణన చేసేందుకు ఒప్పుకున్నందుకు ప్రధాని మోడీకి థాంక్స్ చెప్పారు. కేంద్రం ఏ కారణం చేత ఒప్పుకున్నా తమకు సంతోషమేనని అన్నారు. కులగణనలో తెలంగాణ రోల్ మోడల్‌గా నిలిచిందని స్పష్టం చేశారు. గతంలో బీహార్ రాష్ట్రంలో జరిగిన కులగణనకు తెలంగాణలో జరిగిన కులగణనకు చాలా తేడా ఉందని వ్యాఖ్యానించారు. తెలంగాణలో పారదర్శకంగా కులగణన జరిగిందని తెలిపారు. దేశంలో కులగణన ఎలా చేస్తారో చెప్పాలని కోరారు. బడ్జెట్‌లో కులగణన కోసం నిధులు కేటాయించాలని కేంద్రానికి సూచించారు. దేశ అభివృద్ధి కులగణనతోనే సాధ్యమని, ప్రైవేటు సంస్థల్లోనూ రిజర్వేషన్లు అవసరమని వ్యాఖ్యానించారు. ఇన్నాళ్లు మోడీ సర్కార్ కులగణనపై నిర్లక్ష్యం వహించిందని అభిప్రాయపడ్డారు. కులగణనతో దేశ ఆర్థిక పరిస్థితి సైతం మెరుగుడుతుందని చెప్పారు. పహల్గామ్ ఉగ్రదాడిని దేశమంతా ఖండిస్తోందని కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకున్నా మద్దతిస్తామని స్పష్టం చేశారు.

# శేరిలింగంపల్లి లో భూభారతి అవగాహన సదస్సు

**రాత్రికి రాత్రి 7 ఎకరాల భూమి చేతులు మారినా అధికారులు స్పందించలేదు : ఎమ్మెల్యే గాంధీ**

**అధికారుల దృష్టికి పలు సమస్యలు**



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాంధీ



హాజరైన ప్రజాప్రతినిధులు, అధికారులు, పలు పార్టీల ప్రతినిధులు

ఈకబురు, శేరిలింగంపల్లి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం 2025కు సంబంధించి బుధవారం శేరిలింగంపల్లి జీహెచ్ఎంసీ జోనల్ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ పీఏసీ చైర్మెన్, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, రాజేంద్ర నగర్ ఆర్డీఓ వెంకట్ రెడ్డి, డిప్యూటీ కలెక్టర్, శేరిలింగంపల్లి తహశీల్దార్ వెంకారెడ్డి, పలువురు కార్పొరేటర్లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. గతంలో ఉన్న ధరణి, నూతనంగా తీసుకువచ్చిన భూ భారతి పథకాల మధ్య తేడాలు, నూతన చట్టంలోని సవరణలు, కొత్తగా అమలులోకి వచ్చిన మార్పులకు సంబంధించిన తేడాలను రాజేంద్రనగర్ ఆర్డీఓ వెంకట్ రెడ్డి వివరించారు. ఈ సందర్భంగా పలువురు బిల్డర్లు వారు ఎదుర్కొంటున్న సమస్యలు, నాలా కన్వర్షన్, ఎఫ్టీఎల్ పరిధి, కెడస్ట్రల్ మ్యాప్ ల సమస్యలపై భూ భారతిలో ఎలాంటి పరిష్కారాలు ఉంటాయన్నదానిపై తమ సందేహాలను అడిగారు. అలాగే నాలా కన్వర్షన్ వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, భూ భారతిలో ఆ సమస్యలకు పరిష్కారాలు చూపాలని కోరారు. తాము లేవనెత్తిన అంశాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి బిల్డర్లకు, సామాన్యులకు ఇబ్బందులు లేకుండా చూడాలని రెవెన్యూ అధికారులకు బిల్డర్లు సూచించారు. బిల్డర్లు, స్థానికులు లేవనెత్తిన అంశాలపై సానుకూలంగా స్పందించిన ఆర్డీఓ వెంకట్ రెడ్డి సమస్యలను కలెక్టరేట్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేలా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జగదీశ్వర్ గౌడ్, రాగం నాగేందర్ యాదవ్, హమీద్ పటేల్, ఉప్పలపాటి శ్రీకాంత్, నార్నే శ్రీనివాస్ రావు, దొడ్ల వెంకటేష్ గౌడ్, రెవెన్యూ అధికారులు, ఆయా పార్టీల ప్రజా ప్రతినిధులు, బిల్డర్లు తదితరులు పాల్గొన్నారు

**నానక్ రాంగూడ భూములపై చర్యలేవి : ఎమ్మెల్యే గాంధీ**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లిలో పెద్ద ఎత్తున భూకబ్జాదారులు ఉన్నారని, వారిని జైలుకు పంపాలని అన్నారు. నానక్ రాంగూడ సర్వే నెంబర్ 149లో 7 ఎకరాల ప్రభుత్వ భూమి రాత్రికి రాత్రి చేతులు మారిందని, దానిని రెవెన్యూ అధికారులు సీరియస్ గా తీసుకోలేదని ఎమ్మెల్యే గాంధీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మియాపూర్ సర్వే నెంబర్ 101లో 250 గజాల స్థలం ఉంటే 750 గజాలు పట్టాలు చేశారని, ఇలాంటి వారిని గుర్తించి శిక్షించాలన్నారు. కొత్త భూ భారతి చట్టం ద్వారా అనేక మార్పులు వస్తాయని, సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. ధరణిలో అనేక అవకతవకలు ఉండేవని, ఏ సమస్యలు పరిష్కారం అయ్యేవి కావని, కానీ నూతన భూ భారతిలో వాటన్నింటికి పరిష్కారాలు లభ్యం అవుతాయని అన్నారు. గతంలో సమస్యలు చెప్పుకోడానికి కూడా అవకాశం లేకపోయేదని, అధికారులకు ఎన్నో అనుమానాలు ఉన్నా వారు కూడా అడగలేని దుస్థితి ఉండేదని, కానీ ఇప్పుడు ఆ పరిస్థితి మారిందన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధుల సలహాలు, సూచనలు తీసుకుని భూ భారతి ద్వారా సమస్యల పరిష్కరించాలన్నారు. గ్రామాలకు గ్రామాలకు మధ్య ఉన్న ఓవర్ ల్యాపింగ్ సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉందన్న ఎమ్మెల్యే ఒక సర్వే నెంబర్ లో ప్రొహిబిటెడ్ భూమి ఉంటే ఆ సర్వే నెంబర్ మొత్తం బ్లాక్ లో పెట్టడం సరికాదని అన్నారు. ఈ సమస్య కారణంగా శేరిలింగంపల్లి మండల వ్యాప్తంగా చాలామంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కొత్తగా ప్రతీ మండలానికి ఇద్దరు సర్వేయర్లను ఏర్పాటు చేసి భూ సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలని, ఎఫ్టీఎల్, బఫర్ జోన్ లలో ఉన్న సమస్యలను కూడా పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ గా భాద్యతలు చేపట్టిన హేమంత్


శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ గా భాద్యతలు స్వీకరించిన హేమంత్

ఈకబురు, శేరిలింగంపల్లి : జిహెచ్ఎంసి శేరిలింగంపల్లి వెస్ట్ జోన్ జోనల్ కమిషనర్ గా భోర్కాడే హేమంత్ సహదేవరావ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ గా ఇక్కడ విధులు నిర్వహించిన ఉపేందర్ రెడ్డిని హెచ్ఎండీఏ సెక్రెటరీగా ప్రభుత్వం బదిలీ చేసింది. ఆయన స్థానంలో హేమంత్ బదిలీపై రాగా, బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. తెలంగాణ వైద్య సేవల సదుపాయాల అభివృద్ధి సంస్థ(టీజీఐఎండీసీ) ఎండీగా పని చేసిన హేమంత్ ను రాష్ట్ర ప్రభుత్వం రెండు రోజుల క్రితం జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ గా బదిలీ చేసిన విషయం తెలిసిందే. 2018 బ్యాచ్ కు చెందిన ఐఏఎస్ అధికారి హేమంత్ గతంలో కొమరంభీం అసిఫాబాద్ కలెక్టర్ గా, జీహెచ్ఎంసీ ఖైరతాబాద్ జోన్ కమిషనర్ గా పని చేశారు.

# గోపన్ పల్లిలో నూతన భారత్ పెట్రోల్ పంపు


పెట్రోల్ ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ


కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భిక్షపతి యాదవ్, రవికుమార్ యాదవ్ తదితరులురవికుమార్ యాదవ్ తదితరులు

**పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ, మాజీ ఎమ్మెల్యే భిక్షపతి యాదవ్**

ఈకబురు, శేరిలింగంపల్లి : వాహనదారులకు నాణ్యమైన పెట్రోల్ అందించేందుకు గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ గోపనపల్లిలో నూతనంగా భారత్ పెట్రోల్ తన ఫిల్లింగ్ స్టేషన్ ఏర్పాటు చేసింది. ఈ ఫిల్లింగ్ స్టేషన్ ను యజమాని, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి గంగాధర్ రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం తెలంగాణ పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, మాజీ ఎమ్మెల్యే మరబోయిన బిక్షపతి యాదవ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ లు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సేవతో పాటు పదిమందికి ఉపాధి అవకాశాలు కల్పించే వ్యాపారం కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ప్రారంభించడం అభినందనీయమని అన్నారు. ప్రజా సేవలో అత్యుత్తమంగా రాణించినట్లే వ్యాపారంలో సైతం రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీపీసీఎల్ హైదరాబాద్ చెర్లపల్లి, టెరిటరీ మేనేజర్ గురు రాజ్ సాంచ్, టెరిటరీ కో ఆర్డినేటర్ కార్తీక్, మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, చందానగర్ డివిజన్ అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డితో పాతి పలువురు ప్రముఖులు, సీనియర్ నాయకులు, డివిజన్ నాయకులు, బీజేపీ శ్రేణులు, గోపన్ పల్లి గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఇంటి కింద బంకర్.. ప్రభుత్వ సెక్యూరిటీ: హాఫీజ్ సయీద్ నివాసం ఇలా..!



**ప్రైవేటు పార్క్, బంకర్..**

సాధారణంగా ఉగ్ర నాయకులు ఎవరికీ తెలియని రహస్య ప్రదేశాల్లో దాక్కుని.. అక్కడినుంచే తమ కార్యకలాపాలకు సంబంధించి ఆదేశాలిస్తుంటారు. కానీ, హాఫీజ్ సయీద్ జీవనం మాత్రం ఇందుకు భిన్నంగా ఉన్నట్లు తెలుస్తోంది. అతడు లాహోర్‌లోని జోరమ్ తౌమ్ అనే అత్యంత రద్దీ ప్రాంతంలో సామాన్యపౌరులతో కలిసి నివసిస్తున్నట్లు సమాచారం. హాఫీజ్ నివాసం వద్ద పాక్ ప్రభుత్వానికి చెందిన సెక్యూరిటీ సిబ్బంది నిరంతరం భద్రత కల్పిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ భవనంలో హాఫీజ్ తన కుటుంబంతో పాటు నివసిస్తున్నారట. ఇంటిముందు ఓ ప్రైవేటు పార్క్, పక్కనే మసీదు, మదర్సా కూడా ఉన్నట్లు సమాచారం. భవనం కింద ఓ బంకర్ కూడా ఉందని సదరు కథనం పేర్కొంది.

**జైల్లో ఉన్నాడంటూ పాక్ బుకాయింపులు**

హాఫీజ్ సయీద్ పాక్‌లో బహిరంగంగా తిరుగుతున్నట్లు గత కొంతకాలంగా కథనాలు వస్తూనే ఉన్నాయి. కానీ, ఆ దేశ ప్రభుత్వం మాత్రం వాటిని తోసిపుచ్చుతూనే ఉంది. ఉగ్ర సంస్థకు నిధులు సమకూర్చి కేసులో అతడికి 31 ఏళ్ల జైలు శిక్ష పడిందని, అతడు జైల్లోనే ఉన్నాడని బుకాయిస్తోంది. 2019లో హాఫీజ్ అరెస్టయినట్లు కథనాలు వచ్చాయి. ఆ మధ్య హాఫీజ్ అనుచరులు, లష్కరే ఉగ్రవాదుల వరుస హత్యలు చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. ఆ పరిణామాలతో అతడికి పాకిస్థాన్ భద్రత పెంచినట్లు తెలుస్తోంది. అతడి ఇంటినే సబ్‌జైలుగా మార్చినట్లు వార్తలు వినిపించాయి.

2008 నవంబరు 26న దేశ వాణిజ్య రాజధాని ముంబయిలో ఉగ్రమూకలు మారణహోమం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ ఘటనతో పాటు మరెన్నో ఉగ్ర దాడుల్లో హాఫీజ్ సయీద్ కీలక సూత్రధారిగా ఉన్నాడు. భారత్‌లో మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాదుల్లో ఒకడైన సయీద్‌ను.. ఐక్యరాజ్య సమితి కూడా అంతర్జాతీయ ఉగ్రవాదిగా ప్రకటించింది. అతడి తలపై అమెరికా 10 మిలియన్ డాలర్ల రివార్డ్ ప్రకటించింది.

# ప్రతిపక్షాలకు కేంద్రం ఝలక్.. పక్కా స్ట్రాటజీ ప్రకారమే కులగణన తెరపైకి !



ఈ కబురు: సాధారణ జనాభా లెక్కలతో పాటు కుల గణనను సైతం నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ డిసిషన్ తీసుకుంది. అయితే ఈ నిర్ణయంతో ప్రతిపక్షాలకు షాక్ తగిలినట్టు అయింది. ఎందుకంటే గత కొంత కాలంగా కుల గణన చేపట్టాలని కాంగ్రెస్ ఎంపీ, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ పదే పదే డిమాండ్ చేస్తున్నారు. ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ నిరంతరం మోడీ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నారు. పలువురు ప్రతిపక్ష నేతలు సైతం ఇదే తరహా డిమాండ్లు చేస్తున్నారు. దీంతో వారందరికీ చెక్ పెట్టేందుకు పక్కా ప్లాన్ ప్రకారమే కేంద్రం తాజా డిసిషన్ తీసుకున్నట్టు పలువురు భావిస్తున్నారు. అంతేగాక బిహార్ ఎన్నికలకు ముందే దీనిని చేపట్టాలని నిర్ణయించడంతో స్ట్రాటజీ ప్రకారమే దీనిని ముందుకు తీసుకొచ్చారని అభిప్రాయపడుతున్నారు.

కాంగ్రెస్ పార్టీ కొంతకాలంగా కుల గణనను డిమాండ్ చేస్తోంది. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలైన కర్ణాటక, తెలంగాణ వంటి రాష్ట్రాల్లో ఇప్పటికే కుల గణన చేపట్టింది. దీనికి సంబంధించిన సర్వేలన్నీ పూర్తి చేసింది. ఇదే అంశాన్ని బిహార్ ఎన్నికల్లోనూ ముందుకు తీసుకొచ్చి ప్రభుత్వాన్ని దెబ్బకొట్టాలని భావించింది. దీనికి గాను ఆ రాష్ట్రంలో మిత్ర పక్షంగా ఉన్న రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్జేడీ) నేత తేజస్వీ యాదవ్ సైతం మద్దతిచ్చారు. దీంతో ప్రతిపక్షాలు దీనిని పెద్ద సమస్యగా చూపెట్టడంలో విజయవంతం అయితే అది బిహార్ ఎన్నికల్లో ఎన్డీఏపై ప్రభావం చూపే అవకాశం ఉంది. అందుకే కేంద్ర ప్రభుత్వం ఈ ప్రమాదాన్ని గమనించి కీలక సమయంలో కుల గణన ముందుకు తెచ్చి బిహార్ ఎన్నికల్లో ప్రతిపక్షాలను ఇరుకున పెట్టినట్టు తెలుస్తోంది. కుల గణన అంశంతో కాంగ్రెస్, ఇతర ప్రతిపక్ష పార్టీలు ప్రయోజనం పొందకుండా ఉండేందుకు బీజేపీ ఇప్పటికే ప్లాన్ రూపొందించినట్టు కనిపిస్తోంది. కుల గణన ప్రకటన చేయడమే గాక ఈ అంశాన్ని ప్రకటిస్తూ కాంగ్రెస్ పార్టీపై విమర్శలు గుప్పించింది. కుల గణనపై ప్రతిపక్ష పార్టీలు కేవలం రాజకీయాలు చేస్తున్నాయని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ విమర్శించారు. కుల గణన నిర్వహించడం వల్ల సమాజంలోని వాస్తవికత బయటపడుతుందని, అన్ని వర్గాల అభివృద్ధికి తగిన విధానాలను రూపొందించడంలో సహాయపడుతుందని తెలిపారు. ఈ అంశంలో సమాజంలో విభజనను సృష్టించారని, కేంద్రం ప్రకటనతో సానుకూల పరిస్థితులు ఏర్పడతామని చెప్పారు. ఈ ప్రకటనతో తన మార్క్ కనబర్చడానికి కేంద్ర ప్రయత్నించినట్టు అర్థమవుతోంది. దేశ వ్యాప్తంగా ఉన్న ఓబీసీలను ఆకర్షించేందుకు సైతం మోడీ ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తోంది. సుమారు 52 శాతం ఉన్న ఓబీసీ జనాభాను తమ గుప్పిట్లోకి తీసుకుకోవాలని భావిస్తోంది. అందుకు శాయశక్తులా ప్రయత్నిస్తోంది. కుల గణన సర్వేతోనూ వారిని తమవైపు తిప్పుకోవాలని అంచనా వేస్తున్నట్టు పలువురు అభిప్రాయపడుతున్నారు. బిహార్ లోనూ ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ జనాభానే అధికంగా ఉంటారు కాబట్టి అందుకు తగ్గట్టుగానే ప్రణాళికలు రచిస్తున్నట్టు చెబుతున్నారు.

# కవ్వింపుల వేళ.. పాక్ సైన్యానికి భారత్ వార్నింగ్



**పీవోకేకు విమాన సర్వీసులు రద్దు**

పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్‌పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న విషయం తెలిసిందే. దీంతో సరిహద్దు ప్రజలు అప్రమత్తమవుతున్నారు. ఇదే సమయంలో పాకిస్థాన్ కూడా భద్రతాపరంగా పలు చర్యలు తీసుకుంటోంది. తాజాగా పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని గిల్గిత్, స్కర్దు తదితర ప్రాంతాలకు విమాన సర్వీసులను పాకిస్థాన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌లైన్స్ రద్దు చేసింది. సరిహద్దులో ఉద్రిక్తతలు నెలకొన్న వేళ పాకిస్థాన్ కూడా గగనతలాన్ని నిఘాను ముమ్మరం చేసింది. ఈ క్రమంలోనే లాహోర్, కరాచీ నుంచి పాక్ ఆక్రమిత కశ్మీర్ లోని స్కర్దు, గిల్గిత్‌కు నడిచే విమాన సర్వీసులను పీఐఏ నిలిపివేసినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. జాతీయ భద్రతను దృష్టిలో ఉంచుకొని ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. వీటితోపాటు స్థానికంగా అన్ని విమానాశ్రయాలకు హై అలర్ట్ ప్రకటించినట్లు సమాచారం.

# గ్రూప్-1 పరీక్షలు తెలుగులో రాసిన వారి వివరాలివ్వండి.. టీజీపీఎస్సీకి హైకోర్టు ఆదేశం

**గ్రూప్-1 వ్యవహారంపై హైకోర్టు సింగిల్ బెంచ్ ధర్మాసనంలో విచారణ జరిగింది.**

ఈ కబురు,హైదరాబాద్: గ్రూప్1 పరీక్షల వ్యవహారంపై హైకోర్టు సింగిల్ బెంచ్ ధర్మాసనం సైతం బుధవారం విచారణ జరిపింది. పిటిషనర్ల తరఫు న్యాయవాదులు తమ వాదనలు వినిపిస్తూ.. వరుస హాల్‌టికెట్ల వారికి ఒకే మార్కులు వచ్చాయని, నిర్దేశించిన సమయానికి ప్రొవిజనల్ మార్కుల జాబితా ఇవ్వలేదని కోర్టుకు వివరించారు. 20 రోజుల తర్వాత తుది మార్కులు వెల్లడించారని, ఆ 20 రోజుల్లో అవకతవకలు జరిగాయనే అనుమానంగా ఉందన్నారు. పిటిషనర్ల వాదనలు విన్న ధర్మాసనం.. మూల్యాంకన ప్రక్రియ గురించి టీజీపీఎస్సీని వివరాలు అడిగి తెలుసుకుంది. తెలుగులో రాసిన అభ్యర్థులకు ఎలా మార్కులు వేశారని ప్రశ్నించింది. "తెలుగులో రాస్తే తక్కువ మార్కులేశారన్న ఆందోళన ఉంది. జవాబులకు సంబంధించి ఏదైనా కీ పేపర్ ఉంటుందా? తెలుగు, ఆంగ్లం, ఉర్దూ మాధ్యమాల కీ ఇచ్చారా?' అంటూ టీజీపీఎస్సీకి ప్రశ్నలు సంధించింది. కాగా.. కమిషన్ స్పందిస్తూ ఎవాల్యుయేటర్లకు ఎలాంటి కీ ఇవ్వలేదని తెలిపింది. రాతపూర్వక పరీక్ష కావడంతో కీ ఇవ్వడం కుదరదని, జవాబు పత్రాలు దిద్దిన వారు ఆయా సబ్జెక్టుల్లో నిపుణులని కోర్టుకు వివరణ ఇచ్చింది.

అయితే, తెలుగులో ఎంతమంది రాశారో, ఎంతమంది ఎంపికయ్యారో వారి వివరాలు ఇవ్వాలని టీజీపీఎస్సీని కోర్టు ఆదేశించింది. ఈ పరీక్షతోపాటు గత గ్రూప్1 అభ్యర్థుల సమాచారం కూడా ఇస్తామని టీజీపీఎస్సీ తెలిపింది. చాలా ఏళ్లుగా నిరుద్యోగులు గ్రూప్ 1 కోసం ఎదురుచూస్తున్నారని, ఆలస్యం లేకుండా విచారణ ముగించాల్సి ఉందని హైకోర్టు అభిప్రాయపడింది. తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేసింది.



# ఫ్లాట్‌గా ముగిసిన మార్కెట్లు.. బజాజ్ షేర్లకు గట్టి దెబ్బ!



**దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం ఫ్లాట్‌గా ముగిశాయి. బెంచ్ మార్క్ సూచీలు స్వల్ప శ్రేణిలో కన్సాలిడేట్ కావడంతో బీఎస్ఈ, ఎన్ఎస్ఈల్లో వరుసగా రెండో ట్రేడింగ్ సెషన్ లోనూ స్టాక్ స్పెసిఫిక్ ట్రేడింగ్ కార్యకలాపాలు జోరందుకున్నాయి. గురువారం (మే 1) ట్రేడింగ్ హాలిడే నేపథ్యంలో ట్రేడింగ్ కార్యకలాపాలు మందకొడిగా సాగాయి.**

బీఎస్ఈ సెన్సెక్స్ 80 పాయింట్ల లాభంతో 80,371 వద్ద ప్రారంభమై, ఆ తర్వాత ట్రేడింగ్లో ఎక్కువ భాగం కన్సాలిడేట్ అయింది. ట్రేడింగ్ చివరి 30 నిమిషాల్లో 80,526 (237 పాయింట్లు పెరిగింది) వద్ద గరిష్టానికి చేరుకుంది. కాని వెంటనే లాభాలను కోల్పోయి 79,879 వద్ద కనిష్టానికి పడిపోయింది. రోజులో గరిష్ట స్థాయి నుండి 647 పాయింట్లు పడిపోయింది. చివరకు సెన్సెక్స్ 46 పాయింట్ల నష్టంతో 80,0242 వద్ద ముగిసింది. ఈ క్రమంలోనే సెన్సెక్స్ 2,827 పాయింట్లు (3.6 శాతం) లాభంతో ఏప్రిల్ నెలను ముగించింది.

ఇక ఎన్ఎస్ఈ నిఫ్టీ 50 ఇండెక్స్ దాదాపు 200 పాయింట్ల రేంజ్‌లో కదలాడింది. 24,396 వద్ద గరిష్టాన్ని తాకింది. తరువాత 24,199 వద్ద కనిష్టానికి పడిపోయింది. చివరకు రెండు పాయింట్ల నష్టంతో 24,334 వద్ద స్థిరపడింది. నిఫ్టీ ఏప్రిల్ నెలలో 3.5 శాతం లేదా 815 పాయింట్లు లాభపడింది.

సెన్సెక్స్ 30 స్టాక్స్‌లో బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్ షేర్లు 5 శాతానికి పైగా నష్టపోయాయి. టాటా మోటార్స్, ఎస్‌బీఐ 3 శాతం చొప్పున నష్టపోయాయి. అల్ట్రాటెక్ సిమెంట్, టాటా స్టీల్, ఏషియన్ పెయింట్స్ షేర్లు కూడా నష్టపోయాయి. మారుతీ మాత్రం 3 శాతానికి పైగా లాభపడింది. భారతీ ఎయిర్‌టెల్, సన్ ఫార్మా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు కూడా 1 2 శాతం చొప్పున లాభపడ్డాయి.

కాగా విస్తృత సూచీలు గణనీయ నష్టాలతో ముగిశాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ 1 శాతం, స్మాల్ క్యాప్ 2 శాతం పడిపోయాయి. మొత్తంగా మార్కెట్ విస్తృతి చాలా ప్రతికూలంగా ఉంది. బీఎస్ఈలో పురోగమిస్తున్న ప్రతి షేరుకు దాదాపు 3 స్టాక్స్ క్షీణించాయి. రంగాలవారీగా చూస్తే బీఎస్ఈ పవర్, క్యాపిటల్ గూడ్స్ సూచీలు 1 శాతానికి పైగా నష్టపోయాయి. రియాల్టీ 1 శాతానికి పైగా లాభపడింది. బుధవారం ఇంట్రాడేలో రియల్టీ ఇండెక్స్ 4 శాతం పెరిగింది.

# మెటా ఏఐ యాప్ వచ్చేసింది..




***కృత్రిమ మేధ (ఏఐ) సాధనాలను అందుబాటులోకి తీసుకురావడంలో టెక్ దిగ్గజాల మధ్య పోటీ కొనసాగుతోంది. ఈ క్రమంలో ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్‌ల యాజమాన్య సంస్థ మెటా తన ఏఐ సాధనానికి ఎట్టకేలకు మొబైల్ యాప్‌ను తీసుకొచ్చింది. టెక్స్ట్ సంభాషణలు, వాయిస్ చాట్స్, ఇమేజ్ ఎడిటింగ్ వంటి ఫీచర్లను అందించే అధునాతన లామా 4 మోడల్‌తో నడిచే ఈ యాప్ ఆండ్రాయిడ్, యాపిల్ యూజర్లకు అందుబాటులోకి వచ్చింది.***

**ప్రత్యేక ఫీచర్**

మెటా ఏఐ యాప్ ఒక ప్రత్యేకమైన డిస్కవర్ ఫీడ్‌ను పరిచయం చేసింది. అదే ఏఐతో యూజర్ల ఇంటరాక్షన్‌ను ప్రదర్శించే సోషల్ మీడియాప్రేరేపిత ఇంటర్‌ఫేస్. ఇది ఏఐ యాప్ ల్యాండ్ స్కేప్‌లో మొదటిది. సృజనాత్మక కంటెంట్‌ను సృష్టించడం నుండి సంక్లిష్టమైన ప్రశ్నలకు సమాధానం ఇవ్వడం, కమ్యూనిటీఆధారిత అనుభవాన్ని పెంపొందించడం వరకు ఇతరులు మెటా ఏఐని ఎలా ఉపయోగిస్తున్నారో ఈ ఫీచర్ ద్వారా తెలుసుకోవచ్చు. కేవలం టెక్స్ట్ మాత్రమే కాకుండా ఇమేజ్‌లను సైతం సృజనాత్మకంగా ఇందులో సృష్టించవచ్చు.

**వాయిస్ చాట్ కోసం ఎదురుచూపులే..**

ఈ యాప్ ప్రపంచవ్యాప్తంగా లాంచ్ అయినప్పటికీ బాగా ప్రాచుర్యం పొందిన వాయిస్ చాట్ ఫీచర్ మాత్రం భారత్‌లోని యూజర్లకు అందుబాటులో లేదు. ఇది ప్రస్తుతం ఆస్ట్రేలియా, కెనడా, న్యూజిలాండ్ యునైటెడ్ స్టేట్స్‌లో మాత్రమే అందుబాటులో ఉంది. భారత్‌తోపాటు యూఏఈ, మెక్సికో వంటి ఇతర ఈ మార్కెట్లకు వాయిస్ చాట్ ఫీచర్ ఎప్పుడు అందుబాటులోకి తెచ్చేది కంపెనీ వెల్లడించలేదు.

భారత్ త్వరలో రేబాన్ మెటా గ్లాసెస్‌ను పరిచయం చేస్తున్న క్రమంలో మెటా ఈ యాప్‌ను లాంచ్ చేసినట్లు తెలుస్తోంది. మెటా ఏఐ యాప్‌తో అనుసంధానించే ఈ స్మార్ట్ గ్లాసెస్, నావిగేషన్ నుండి రియల్ టైమ్ అనువాదాల వరకు వినియోగదారుల దైనందిన జీవితంలో ఆగ్మెంటెడ్ రియాలిటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సహాయాన్ని అందిస్తాయి.
వేగంగా అభివృద్ధి చెందుతున్న ఏఐ మార్కెట్లో మెటా ఏఐ యాప్‌ను పోటీ చర్యగా పరిశ్రమ విశ్లేషకులు భావిస్తున్నారు.

# మళ్లీ ఐపీవోల సందడి..!




టారిఫ్‌లపరమైన అనిశ్చితితో ఈక్విటీ మార్కెట్లలో ఒడిదుడుకులు నెలకొన్నప్పటికీ మరిన్ని కంపెనీలు పబ్లిక్ ఇష్యూ సన్నాహాలు చేసుకుంటున్నాయి. తాజాగా రియల్టీ దిగ్గజం ప్రెస్టీజ్ ఎస్టేట్స్ ప్రాజెక్ట్స్‌లో భాగమైన ప్రెస్టీజ్ హాస్పిటాలిటీ వెంచర్స్, కెనరా రోబెకో అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ, కెనరా హెచ్ఎస్‌బీసీ లైఫ్ ఇన్సూరెన్స్, అర్బన్ కంపెనీ తమ ముసాయిదా పత్రాలను (డీఆర్‌హెచ్‌పీ) మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి సమర్పించాయి. డీఆర్‌హెచ్‌పీ ప్రకారం ప్రెస్టీజ్ హాస్పిటాలిటీ వెంచర్స్, పబ్లిక్ ఇష్యూ ద్వారా రూ. 1,700 కోట్లు సమీకరించనుంది. ఇందులో రూ. 1,000 కోట్ల వరకు విలువ చేసే షేర్లను ఆఫర్ ఫర్ సేల్ విధానంలో ప్రమోటర్ సెల్లింగ్ షేర్‌హోల్డరయిన ప్రెస్టీజ్ ఎస్టేట్స్ ప్రాజెక్ట్స్ విక్రయించనుంది. దేశీయంగా దిగ్గజ రియల్ ఎస్టేట్ డెవలపర్లలో ఒకటైన ప్రెస్టీజ్ ఎస్టేట్స్ .. బెంగళూరు కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తోంది. హౌసింగ్, ఆఫీస్, రిటైల్, హోటల్ ప్రాజెక్టులను అభివృద్ధి చేస్తోంది. 2024 డిసెంబర్ 31 నాటికి కంపెనీ పోర్ట్‌ఫోలియోలో 1,445 గదులతో ఏడు హోటల్స్ ఉన్నాయి. వీటిలో 1,255 గదుల ప్రాజెక్టులు ఇప్పటికే నిర్వహణలో ఉండగా, 190 గదుల ప్రాపర్టీ ప్రస్తుతం రెనోవేషన్‌లో ఉంది. అదనంగా 951 గదులకు సంబంధించి మూడు హాస్పిటాలిటీ అసెట్స్ నిర్మాణం కొనసాగుతోంది.

ఓఎఫ్ఎస్‌గా కెనరా రోబెకో..

కెనరా రోబెకో అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ కూడా ఐపీవోకి సంబంధించి ప్రాస్పెక్టస్‌ను సెబీకి సమర్పించింది. ఇది పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) రూపంలో ఉండనుంది. ప్రమోటర్ సంస్థలు కెనరా బ్యాంక్, ఓరిక్స్ కార్పొరేషన్ (గతంలో రోబెకో గ్రూప్ ఎన్‌వీ) వరుసగా 2.59 కోట్లు, 2.39 కోట్ల షేర్లను విక్రయించనున్నాయి. ఇందులో కెనరా బ్యాంకునకు 51 శాతం వాటాలు ఉండగా, మిగతావి ఓరిక్స్ కార్పొరేషన్‌కి ఉన్నాయి. పూర్తిగా ఓఎఫ్ఎస్ రూపంలో ఉండటం వల్ల ఇష్యూ ద్వారా సమీకరించే నిధులేవీ కంపెనీకి దక్కవు. కెనరా రోబెకో అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ 1993లో ఏర్పాటైంది. ప్రధానంగా మ్యుచువల్ ఫండ్స్ నిర్వహణ, దేశీ ఈక్విటీలకు సంబంధించి పెట్టుబడుల సలహాల సేవలు అందిస్తోంది. గతేడాది డిసెంబర్ 31 నాటికి 12 ఈక్విటీ స్కీములు, 10 డెట్ పథకాలు, మూడు హైబ్రిడ్ స్కీములు కలిపి మొత్తం 25 స్కీములను నిర్వహిస్తోంది. ఈ ఇష్యూకి ఎస్‌బీఐ క్యాపిటల్ మార్కెట్స్, యాక్సిస్ క్యాపిటల్, జేఎం ఫైనాన్షియల్ సంస్థలు బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి.

కెనరా హెచ్ఎస్‌బీసీ లైఫ్ లిస్టింగ్ బాట

కెనరా హెచ్ఎస్‌బీసీ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ పబ్లిక్ ఇష్యూ బాట పట్టింది. ఇందుకు అనుగుణంగా క్యాపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి ముసాయిదా ప్రాస్పెక్టస్ దాఖలు చేసింది. ఇటీవలే కెనరా రొబెకో అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ (ఏఎంసీ) ఐపీవో చేపట్టేందుకు సెబీకి దరఖాస్తు చేసిన సంగతి తెలిసిందే. కెనరా రొబెకో ఏఎంసీ తరహాలోనే కెనరా హెచ్ఎస్‌బీసీ లైఫ్ సైతం ఆఫర్ ఫర్ సేల్ ద్వారా ప్రమోటర్లు, ప్రస్తుత ఇన్వెస్టర్ 23.75 కోట్ల ఈక్విటీ షేర్లను విక్రయానికి ఉంచనున్నారు. వీటిలో కెనరా బ్యాంక్ 13.77 కోట్ల షేర్లు, హెచ్ఎస్‌బీసీ ఇన్సూరెన్స్ (ఆసియా పసిఫిక్) హోల్డింగ్స్ 47.5 లక్షల షేర్లు చొప్పున ఆఫర్ చేస్తున్నాయి. ఈ బాటలో పీఎస్‌యూ పంజాబ్ నేషనల్ బ్యాంక్ 9.5 కోట్ల షేర్లు విక్రయించనుంది. కెనరా హెచ్ఎస్‌బీసీ లైఫ్‌ను 51 శాతం వాటాతో కెనరా బ్యాంక్, 26 శాతం వాటాతో హెచ్ఎస్‌బీసీ ఇన్సూరెన్స్ (ఆసియా పసిఫిక్) హోల్డింగ్స్ భాగస్వామ్య సంస్థ (జేవీ)గా 2007లో ఏర్పాటు చేశాయి.

అర్బన్ కంపెనీ.. రూ.1,900 కోట్లు

యాప్ ఆధారిత బ్యూటీ, హోమ్ కేర్ సర్వీసుల సంస్థ అర్బన్ కంపెనీ తాజాగా పబ్లిక్ ఇష్యూకి రానుంది. ఇందుకు సంబంధించి మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి ముసాయిదా పత్రాలు (డీఆర్‌హెచ్‌పీ) దాఖలు చేసింది. ఈ ఇష్యూ ద్వారా కంపెనీ రూ. 1,900 కోట్లు సమీకరించనుంది. ఇందులో భాగంగా రూ. 429 కోట్ల విలువ చేసే షేర్లను తాజాగా జారీ చేయనుండగా, ఆఫర్ ఫర్ సేల్ విధానంలో ప్రస్తుత ఇన్వెస్టర్లు రూ. 1,471 కోట్ల విలువ చేసే షేర్లను విక్రయించనున్నారు. ఇందులో యాక్సెల్ ఇండియా, ఎలివేషన్ క్యాపిటల్, బెస్సీమర్ ఇండియా క్యాపిటల్ హోల్డింగ్స్ టూ, ఇంటర్నెట్ ఫండ్ ఫైవ్, వీవైసీ11 మొదలైనవి ఉన్నాయి. ఐపీవో ద్వారా సమీకరించే నిధుల్లో రూ. 190 కోట్లను కొత్త టెక్నాలజీ, క్లౌడ్ మౌలిక సదుపాయాలపై, రూ. 70 కోట్ల మొత్తాన్ని ఆఫీసుల లీజుల చెల్లింపుల కోసం, రూ. 80 కోట్లు మార్కెటింగ్ కార్యకలాపాల కోసం, మిగతాది కార్పొరేట్ అవసరాల కోసం కంపెనీ వినియోగించుకోనుంది.

ట్రావెల్ ఫుడ్... రూ. 2,000 కోట్ల సమీకరణకు రెడీ

క్విక్ సర్వీసు రెస్టారెంట్లు (క్యూఎస్ఆర్), వివిధ విమానాశ్రయాలలో లాంజ్ బిజినెస్ నిర్వహించే ట్రావెల్ ఫుడ్ సర్వీసెస్ పబ్లిక్ ఇష్యూకి రానుంది. ఇందుకు తాజాగా క్యాపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఐపీవోలో భాగంగా కంపెనీ రూ. 2,000 కోట్ల విలువైన షేర్లను ప్రమోటర్ కపూర్ కుటుంబ ట్రస్ట్ విక్రయానికి ఉంచనుంది. వెరసి ఐపీవో ద్వారా కంపెనీకి ఎలాంటి నిధులు లభించబోవు. వీటిని ప్రమోటర్లు అందుకోనున్నారు. కాగా.. 2024 డిసెంబర్‌లో ట్రావెల్ ఫుడ్ సెబీకి ప్రాస్పెక్టస్ దాఖలు చేసింది. 2009లో తొలి క్యూఎస్ఆర్ ఔట్‌లెట్ ప్రారంభించిన కంపెనీ ప్రస్తుతం దేశీయంగా హైదరాబాద్, ముంబై, కోల్‌కతాసహా 14 ఎయిర్‌పోర్టులలో విస్తరించింది. మలేసియాలోనూ మూడు విమానాశ్రయాలలో సర్వీసులు అందిస్తోంది. సొంత బ్రాండ్లతోపాటు.. దేశ, విదేశీ బ్రాండ్లతో విభిన్న పోర్ట్‌ఫోలియోను కలిగి ఉంది. లండన్‌లో లిస్టయిన ఎస్ఎస్‌పీ గ్రూప్, కపూర్ కుటుంబ ట్రస్ట్ కంపెనీని ఏర్పాటు చేశాయి.w

# చైనా నుంచి భారత్‌కు వయా థాయిలాండ్



**చైనా.. ఎన్నో రకాల వస్తువులను దొడ్డిదారిలో మనదేశంలోకి కుమ్మరిస్తోంది. దీంతో దేశీయ పరిశ్రమలకు సమస్యలు ఎదురవుతున్నాయి. చైనా తమ ఉత్పత్తులను మనదేశంలో కుమ్మరించడం (డంపింగ్) కొత్తేమీ కాదు.**

దొడ్డి దారిన 'డంపింగ్'
యంత్రాలు, ఎలక్ట్రానిక్స్, స్టీలు ఉత్పత్తులు, రసాయనాలు, ఇంకా ఎన్నో
బీఐఎస్‌కు జోరుగా ఫిర్యాదులు
అప్రమత్తంగా లేకపోతే నష్టమే

చైనా.. ఎన్నో రకాల వస్తువులను దొడ్డిదారిలో మనదేశంలోకి కుమ్మరిస్తోంది. దీంతో దేశీయ పరిశ్రమలకు సమస్యలు ఎదురవుతున్నాయి. చైనా తమ ఉత్పత్తులను మనదేశంలో కుమ్మరించడం (డంపింగ్) కొత్తేమీ కాదు. కానీ ఇటీవల నేరుగా కాకుండా, ఆగ్నేయాసియా దేశాల నుంచి పంపుతోంది. ప్రధానంగా థాయిలాండ్, వియత్నాం, మలేషియా, కాంబోడియా దేశాల ద్వారా చైనా కంపెనీలు మనదేశానికి ఎన్నో రకాల వస్తువులను పంపుతున్నాయి. ఈ పరిస్థితిపై దేశీయ పరిశ్రమల ప్రతినిధులు ఆందోళన చెందుతున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనాపై అధిక సుంకాలు విధిస్తున్నందున, మనదేశంలోకి డంపింగ్ ఇంకా పెరుగుతుందని సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోకపోతే, దేశీయ పరిశ్రమలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని వివరిస్తున్నాయి.
చైనా నుంచి మన దేశానికి అధికంగా దిగుమతి అవుతున్న వస్తువులు ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్ ఉపకరణాలు, రసాయనాలు, యంత్రాలు, బాయిలర్లు, స్టీలు ఉత్పత్తులు, మెడికల్ వస్తువులు, ప్లాస్టిక్స్, ప్లాస్టిక్ వస్తువులు, ఎరువులు, విద్యుత్తు వాహన విడిభాగాలు, ఫర్నిచర్, పరుపులు, దుప్పట్లు, రబ్బరు ఉత్పత్తులు, కాగితం, ప్యాకింగ్ వస్తువులు, బొమ్మలు, పాదరక్షలు జరుగుతోంది ఇదీ ఇటీవల మనదేశంతో ఆగ్నేయాసియా దేశాల వర్తకం బాగా పెరుగుతోంది. దీనికి ప్రధాన కారణం చైనా కంపెనీలు, ఆ దేశాల మీదుగా మనదేశానికి అన్ని రకాల వస్తువులను ఎగుమతి చేయడమే. 202123 మధ్య చైనా నుంచి మనదేశంలోకి దిగుమతులు 9.5% పెరిగితే, వియత్నాం నుంచి 13.4% పెరగడం గమనార్హం. కాంబోడియా ఎంతో చిన్న, అభివృద్ధి చెందుతున్న దేశం. ఆ దేశం నుంచి మనదేశానికి ఎగుమతులు 38% పెరగడం గమనార్హం. థాయిలాండ్, ఇండోనేషియా, మలేషియా దేశాల నుంచి కూడా దిగుమతులు వేగంగా పెరుగుతున్నాయి. దీనికి ప్రధాన కారణం చైనా కంపెనీలు యాంటీడంపింగ్ డ్యూటీలు తప్పించుకోవడానికి.. ఆయా దేశాల్లో కంపెనీలు పెట్టి లేదా అక్కడి కంపెనీలతో భాగస్వామ్యాలు కుదుర్చుకుని, వాటిద్వారా మనదేశంలోకి అన్ని రకాల వస్తువులను కుమ్మరించడమే.

**ఫిర్యాదులు భారీగా**

మనదేశంలో డంపింగ్‌కు దిగుతున్న కంపెనీలపై స్థానిక అధికార వర్గాలకు ఫిర్యాదులు వస్తున్నాయి. గత ఏడాదిలో చైనా కంపెనీ జినాన్ బొడోర్ మెషీన్ కంపెనీ లిమిటెడ్, మన దేశానికి లేజర్ కటింగ్ యంత్రాలు (సీఎన్‌సీ మెషీన్లు) సరఫరా చేసింది. వీటిని చైనా నుంచి మనకు పంపాలంటే, యాంటీడంపింగ్ డ్యూటీ చెల్లించాలి. అందుకే థాయిలాండ్ కంపెనీ ద్వారా ఇక్కడకు పంపింది. ఇందుకోసం తన భారతీయ అనుబంధ కంపెనీ బొడోర్ లేజర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌ను వినియోగించుకుంది. ఈ యంత్రాలు తగినంత నాణ్యత కలిగి లేవని, బాధిత కంపెనీ ఒకటి గత నెలలో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్)కు ఫిర్యాదు చేసింది. చైనా కంపెనీ పంపిన వాటిల్లో 'పి', 'సి' సిరీస్‌లకు చెందిన యంత్రాలను వెనక్కి తీసుకోవాలని అమెరికాలోని ఎఫ్‌డీఏ (ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్) ఆదేశించినట్లు వివరించింది. ఇదే సిరీస్ యంత్రాలు ఇప్పుడు మనదేశంలో పంపిణీ అవుతున్నాయని, నాణ్యత లేని యంత్రాలతో కార్మికులకూ నష్టం జరుగుతుందని ఆరోపించింది. దీనిపై దర్యాప్తు చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరింది. ఇది ఒక ఉదాహరణ మాత్రమే. ఎన్నో వస్తువుల విషయంలో ఇలా జరుగుతున్నట్లు సంబంధిత వర్గాలు వివరిస్తున్నాయి. ట్రంప్ విధించిన సుంకాలు పూర్తిస్థాయిలో అమల్లోకి వస్తే, ఇటువంటి ఉదంతాలు ఇంకా పెరుగుతాయని.. తగిన సన్నాహాలతో ఈ సమస్యను ఎదుర్కొనాల్సి వస్తుందని స్పష్టం చేస్తున్నాయి.

# దాదాపు లక్ష.. కార్ల విక్రయాల రికార్డ్

*ప్రముఖ కార్ల తయారీ సంస్థ నిస్సాన్ మోటార్ ఇండియా 2024-25 ఆర్థిక సంవత్సరంలో అత్యధిక వార్షిక విక్రయాలను నమోదు చేసింది. 99,000 యూనిట్‌లకు పైగా విక్రయించింది. 2017-18 ఆర్థిక సంవత్సరం నుంచి ఏడేళ్లలో కంపెనీకి ఇవే అత్యధిక వార్షిక విక్రయాలు. న్యూ నిస్సాన్ మాగ్నైట్ బీ-ఎస్‌యూవీ బలమైన పనితీరుతో 35 శాతం వృద్ధిని సాధించింది.*
*దేశీయంగా 28,000 యూనిట్లు, ఎగుమతుల్లో 71,000 యూనిట్లతో, నిస్సాన్ తన "ఒక కారు, ఒక ప్రపంచం" విధానంతో 65కు పైగా అంతర్జాతీయ మార్కెట్లకు విస్తరించింది. 2024 అక్టోబర్‌లో ప్రవేశపెట్టిన న్యూ మాగ్నైట్ 1.5 లక్షల విక్రయాలు, 50,000 ఎగుమతి యూనిట్లను దాటింది. సౌదీ అరేబియాలో తొలి ఎల్‌హెచ్‌డీ మార్కెట్‌గా అడుగుపెట్టింది. నిస్సాన్ 25 ఆర్థిక సంవత్సరంలో 7-సీటర్ బీ-ఎంపీవీ, 26 ఆర్థిక సంవత్సరంలో 5-సీటర్ సీ-ఎస్‌యూవీని ప్రవేశపెట్టనుంది. గ్లోబల్ రీస్ట్రక్చరింగ్‌లో భాగంగా చెన్నై జేవీ ప్లాంట్‌లో వాటాను అలయన్స్ భాగస్వామికి అప్పగించినప్పటికీ, భారత్‌లో నిస్సాన్ తన నిబద్ధతను పునరుద్ఘాటించింది. భారత్‌లో వృద్ధి స్థిరంగా ఉందని, భవిష్యత్ ఉత్పత్తుల పైప్‌లైన్ అలాగే ఉంటుందని నిస్సాన్ ఇండియా అధ్యక్షుడు ఫ్రాంక్ టోరెస్ తెలిపారు.*



# మహేష్, రాజమౌళి భారీ ప్రాజెక్ట్ పై ఇంట్రెస్టింగ్ అప్డేట్..!





మన టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు అలాగే ఎస్ ఎస్ రాజమౌళి కలయికలో తెరకెక్కిస్తున్న భారీ చిత్రం కోసం అందరికీ తెలిసిందే. ఒక్క పాన్ ఇండియా లెవెల్లోనే కాకుండా పాన్ వరల్డ్ లెవెల్లో ఈ సినిమాపై అంచనాలు ఇపుడు నెలకొన్నాయి. ఇక ఈ సినిమా షూటింగ్ ని రాజమౌళి లేట్ గానే స్టార్ట్ చేసినప్పటికీ శరవేగంగానే పూర్తి చేసేస్తున్నారు. ఇలా లేటెస్ట్ గా ఓ ఇంట్రెస్టింగ్ అప్డేట్ ఇపుడు తెలుస్తుంది. జక్కన్న ప్రస్తుతం మహేష్ మరియు ప్రియాంక చోప్రాపై ఓ గ్రాండ్ సాంగ్ ని తెరకెక్కిస్తున్నారట. ఈ సాంగ్ షూటింగ్ కంప్లీట్ కాగానే మేకర్స్ కొన్ని రోజులు బ్రేక్ తీసుకోనున్నారట. ఇక ఈ గ్యాప్ తర్వాత మళ్ళీ టాకీ పార్ట్ తో సినిమా మొదలు కానున్నట్టుగా తెలుస్తుంది. అలాగే మహేష్ ఈ కొంచెం గ్యాప్ లో కూడా ఫ్యామిలీ ట్రిప్ ప్లాన్ చేసుకున్నట్టుగా కూడా టాక్. మరి దీనిపై మరింత క్లారిటీ రావాల్సి ఉంది.



## ఆ డైరెక్టర్‌తో వరుణ్ తేజ్ నెక్స్ట్ మూవీ..?



మెగా హీరో వరుణ్ తేజ్ ప్రస్తుతం తన కొత్త చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాడు. దర్శకుడు మేర్లపాక గాంధీ డైరెక్షన్‌లో ఓ హారర్‌కామెడీ చిత్రాన్ని రూపొందిస్తున్నాడు. ఈ సినిమాకు 'కొరియన్ కనకరాజు' అనే టైటిల్‌ను మేకర్స్ పరిశీలిస్తున్నారు. ఇక ఈ సినిమా పూర్తి కాకముందే, తన నెక్స్ట్ మూవీని లైన్‌లో పెట్టేందుకు సిద్ధమవుతున్నాడట. ఈ క్రమంలోనే వరుణ్ తేజ్ తన నెక్స్ట్ మూవీ కోసం కథలు వింటున్నాడట. తాజాగా దర్శకుడు రాధాకృష్ణ వరుణ్ తేజ్‌కు ఓ కథ వినిపించినట్లు తెలుస్తోంది. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్‌తో రాధేశ్యామ్ చిత్రాన్ని తెరకెక్కించి భారీ డిజాస్టర్ అందుకున్నాడు ఈ డైరెక్టర్. అయితే, ఆ తర్వాత గోపీచంద్‌తో ఓ సినిమా చేయాలని చూసినా, అది వర్కవుట్ కాలేదు. ఇక ఇప్పుడు వరుణ్ తేజ్‌తో తన నెక్స్ట్ మూవీని తెరకెక్కించాలని ఈ డైరెక్టర్ ప్లాన్ చేస్తున్నాడు. మరి వరుణ్ తేజ్ ఈ డైరెక్టర్‌కు గ్రీన్ సిగ్నల్ ఇస్తాడా లేదా అనేది చూడాలి.

## నాని బ్యాక్ టు బ్యాక్ జాక్‌పాట్



న్యాచురల్ స్టార్ నాని నటించిన లేటెస్ట్ మూవీ 'హిట్ 3' మరికొద్ది గంటల్లో వరల్డ్‌వైడ్‌గా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాతో మరోసారి బాక్సాఫీస్ దగ్గర తన సత్తా చాటేందుకు నాని రెడీ అవుతున్నాడు. యాక్షన్ థ్రిల్లర్ చిత్రంగా రానున్న హిట్ 3 ఇప్పటికే లాభాల బాట పట్టినట్లు చిత్ర వర్గాలు చెబుతున్నాయి.ఈ సినిమాపై ఉన్న క్రేజ్ దృష్ట్యా ఈ చిత్రం నాన్‌థియేట్రికల్ రైట్స్ రూపంలోనే చిత్ర ప్రొడక్షన్ ఖర్చు వెళ్లిపోయిందని తెలుస్తోంది. ఇక థియేటర్స్ నుంచి వచ్చేది మొత్తం లాభమే అవుతుందని ఇన్‌సైడ్ వర్గాల టాక్. హిట్ 3 కి ముందు నాని ప్రొడ్యూస్ చేసిన 'కోర్ట్' విషయంలో ఇదే జరిగింది.ఇలా బ్యాక్ టు బ్యాక్ చిత్రాలతో నాని జాక్‌పాట్ కొట్టి తన పవర్ ఏమిటో బాక్సాఫీస్‌కు చూపెడుతున్నాడని విశ్లేషకులు అంటున్నారు. ఇక శైలేష్ కొలను డైరెక్ట్ చేసిన హిట్ 3 చిత్రంలో శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటించగా మిక్కీ జే మేయర్ సంగీతం అందిస్తున్నాడు.

## ఫోన్ నంబర్ షేర్ చేసిన పాయల్..


పాయల్ రాజ్‌పుత్ తాజాగా ఓ పోస్ట్ వేసింది. అందులో తన పెట్స్ గురించి ఓ షెల్టర్ కోసం ప్రయత్నిస్తున్నట్టుగా కనిపిస్తోంది. దీని కోసం తన టీంలోని ఓ మెంబర్ ఫోన్ నంబర్‌ను పోస్ట్ చేసింది. పాయల్ అసలే పెట్ లవర్ అన్న సంగతి తెలిసిందే. ఇక పాయల్ ఇప్పుడు తన పెట్స్ కోసం ఆరాట పడుతోంది. రీసెంట్‌గా పాయల్ ఇంట్లో ఉన్న పెట్‌కి పిల్లలు పుట్టినట్టుగా ఉన్నారు. ఇప్పుడు ఇంటి నిండా పెట్స్ అయినట్టుగా కనిపిస్తోంది. అందుకే పెట్స్ కోసం సపరేట్‌గా షెల్టర్‌ను ఏర్పాటు చేసే ప్రయత్నంలో పాయల్ ఉన్నట్టుగా తెలుస్తోంది. పాయల్ తాజాగా తన టీం మెంబర్‌లోని ఎవరో ఒకరి ఫోన్ నంబర్‌ను ఇలా షేర్ చేసినట్టుగా కనిపిస్తోంది. ఆ ఫోన్ నంబర్ షేర్ చేస్తూ.. పెట్స్ షెల్టర్‌కు సంబంధించిన సమాచారాన్ని తెలియజేయమని కోరింది. మరి పాయల్‌కి పెట్ షెల్టర్ దొరుకుతుందో లేదో చూడాలి. ప్రస్తుతం అయితే పాయల్ క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటోంది. అటు సినిమా ఆఫర్లు ఎక్కువగా రావడం లేదు.. ఇటు తండ్రికి సర్జరీ జరుగుతోంది. అసలు పాయల్ ఇక టాలీవుడ్‌లో కనుమరుగైనట్టేనా? అని అంతా అనుకుంటున్నారు. టాలీవుడ్‌లో పాయల్‌కి ఇప్పుడు ఎక్కువగా అవకాశాలు రావడం లేదు. మంగళవారం ఓ మోస్తరుగా హిట్ అయినా కూడా పాయల్‌కి మాత్రం కలిసి రాలేదు. పాయల్ నటన బాగానే ఉందని ప్రశంసలు వచ్చినా.. ఆఫర్లు మాత్రం అంతగా రాలేదు. ఇక మంగళవారం సీక్వెల్ అనౌన్స్ చేసినా కూడా అందులో పాయల్ కనిపించే ఛాన్స్ లేదని క్లారిటీ వచ్చింది.అజయ్ భూపతి వేరే హీరోయిన్‌ను తీసుకుంటున్నాడని సమాచారం. ఇక పాయల్ రాజ్‌పుత్ కెరీర్‌లో ఆర్‌ఎక్స్ 100 తప్పా మరేతర చిత్రాలు వర్కౌట్ కాకపోవడం, అది మినహా ఒక్క హిట్ లేకపోవడంతో కెరీర్ డౌన్ ఫాల్ అయింది. ఎప్పుడూ అందాల ప్రదర్శన, ఏదో ఒక సినిమా చేసేయడం, కథలు, పాత్రల్ని పట్టించుకోకుండా సినిమాల్ని చేయడంతో ఇలా కెరీర్ ముగిసే దశకు వచ్చినట్టు అనిపిస్తుంది. ఇప్పుడు పాయల్ చేతిలో ఏ క్రేజీ ప్రాజెక్ట్ లేదు. మంగళవారం వచ్చి ఉండకపోతే పాయల్ కెరీర్ ఆల్రెడీ క్లోజ్ అయ్యేదేమో అనేట్టుగా ఉంది. మంగళవారం సినిమాతో అంతో ఇంతో ట్రెండ్‌లోకి వచ్చి పాయల్. మళ్లీ పాయల్‌కు ఎప్పుడు బ్రేక్ వస్తుందో చూడాలి.

## నేచురల్ స్టార్ నాని హీరోగా నటించిన 'హిట్



నేచురల్ స్టార్ నాని హీరోగా నటించిన 'హిట్ 3' విడుదలకు సిద్ధం అయింది. మే 1న విడుదల కాబోతున్న ఈ సినిమాలో నానికి జోడీగా కేజీఎఫ్ స్టార్ శ్రీనిధి శెట్టి హీరోయిన్గా నటించిన విషయం తెల్సిందే. కేజీఎఫ్ తర్వాత చాలా గ్యాప్ తీసుకున్న ఈ అమ్మడు హిట్ 3 తో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. హిట్ 3 సినిమాపై చాలా ఆశలు పెట్టుకున్న ఈ అమ్మడు టాలీవుడ్‌లో మరిన్ని సినిమాల్లో నటించాలని ఆశ పడుతోంది. ఇటీవల హిట్ 3 సినిమా ప్రమోషన్‌లో భాగంగా ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ పలు ఆసక్తికర విషయాలను చెప్పకొచ్చింది. నానితో వర్క్ ఎక్స్‌పీరియన్స్ గురించి మాట్లాడుతూ తన సంతోషాన్ని వ్యక్తం చేసింది. అంతే కాకుండా కేజీఎఫ్ సినిమా గురించి కూడా స్పందించింది. మీడియా సర్కిల్స్‌లో కేజీఎఫ్ సినిమాలో ప్రాముఖ్యత లేని పాత్రలో నటించడం వల్లే శ్రీనిధి శెట్టికి ఆఫర్లు రావడం లేదు అనే ప్రచారం జరిగింది. కేజీఎఫ్ వంటి బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ సినిమా తర్వాత కూడా ఈ అమ్మడు పెద్దగా ఆఫర్లు దక్కించుకోవడం లేదంటే ఆమెకు ఆ సినిమా తెచ్చి పెట్టిన గుర్తింపు ఏపాటిదో అర్థం చేసుకోవచ్చు. కేజీఎఫ్ సినిమాలో నటించకుండా ఉండి ఉంటే శ్రీనిధి శెట్టి టాలీవుడ్‌తో పాటు ఇతర భాషల్లో చాలా సినిమాలు చేసి ఉండేది అనేది కొందరి అభిప్రాయం. తాజాగా హిట్ 3 సినిమా ప్రమోషన్‌లో భాగంగా శ్రీనిధి శెట్టి మాట్లాడుతూ కేజీఎఫ్ సినిమాలో నటించడం వల్ల కెరీర్‌కి స్పీడ్ బ్రేకప్ పడింది అంటూ వస్తున్న వార్తలపై స్పందించింది.
తాజా ఇంటర్వ్యూలో శ్రీనిధి శెట్టి మాట్లాడుతూ... కేజీఎఫ్ సినిమా అనేది తన పెద్ద డ్రీమ్ ప్రాజెక్ట్. ఆ సినిమాలో నటించడం అనేది చాలా పెద్ద అచీవ్‌మెంట్. ఆ సినిమాలో నటించినందుకు ఎప్పుడూ బాధపడలేదు. ఆ సినిమాలో నటించకుండా ఉంటే బాగుండేది అని నేను ఎప్పుడూ అనుకోలేదు. కేజీఎఫ్ వంటి ప్రాజెక్ట్‌లో భాగం అయినందుకు ఎప్పుడూ సంతోషంగానే ఉంటాను. ఆ సినిమా గొప్ప విజయం సాధించిన నేపథ్యంలో తన కెరీర్‌లో ఎప్పటికీ మరచిపోలేను. హీరోయిన్‌గా ఆ సినిమాలో కనిపించింది ఎంత సమయం అనేది లెక్కలు వేసుకోలేదు. ముందు నుంచే ఆ సినిమాలో నా పాత్ర గురించి తెలుసు. కనుక సినిమా విడుదల తర్వాత నేను ఎక్కువగా ఆలోచించలేదు అంది.
చేకూరిందే కానీ, నష్టం అయితే జరగలేదు అని శ్రీనిధి శెట్టి చెప్పకొచ్చింది. హిట్ 3 హిట్ అయితే కచ్చితంగా టాలీవుడ్‌లో ఈ అమ్మడు బిజీ కావడం ఖాయం. టాలీవుడ్‌లో హిట్ 3 తో ఎంట్రీ ఇవ్వబోతున్న శ్రీనిధికి ఇప్పటికే మంచి మార్కులు దక్కాయి. కనుక ముందు ముందు ఈ అమ్మడికి మరిన్ని పెద్ద సినిమాల్లో ఆఫర్లు వస్తాయేమో చూడాలి.

## హర్రర్ కనకరాజు కోసం జాంబీ ఐటెం...!



వరుణ్ తేజ్ హీరోగా మేర్లపాక గాంధీ దర్శకత్వంలో రూపొందుతున్న హర్రర్ కామెడీ మూవీ 'కొరియన్ కనకరాజు'. ఈ సినిమాను ఇటీవల ప్రారంభించారు. కొన్ని రోజుల క్రితం సినిమా షూటింగ్ ప్రారంభంకు సంబంధించిన వీడియోను విడుదల చేసి అందరి దృష్టిని ఆకర్షించారు. అనౌన్స్మెంట్ వీడియోతోనే సోషల్ మీడియాలో సినిమా గురించి పాజిటివ్ బజ్ కలిగేలా మేకర్స్ చేశారు. ఈ సినిమాలో వరుణ్ తేజ్‌తో పాటు కీలక పాత్రలో కమెడియన్ సత్య కనిపించబోతున్నాడు. అనౌన్స్మెంట్ వీడియలో ఆయన కామెడీ నవ్వు తెప్పించింది. ఈ మధ్య కాలంలో సత్య నటించిన సినిమాలకు మంచి స్పందన దక్కుతోంది. అతడి కామెడీకి మంచి మార్కులు దక్కుతున్నాయి. అందుకే ఈ సినిమాలో ఆయన కామెడీ ఆకట్టుకునే అవకాశాలు ఉన్నాయి.కొరియన్ కనకరాజు సినిమాలో వరుణ్ తేజ్‌కి జోడీగా రితికా నాయక్ హీరోయిన్‌గా నటిస్తున్న విషయం తెల్సిందే. ఇటీవలే ఆమె షూటింగ్‌లో పాల్గొన్నట్లు సమాచారం అందుతోంది. సినీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం ఈ సినిమాలో మరో హీరోయిన్ కూడా కనిపించబోతుంది. ఆ హీరోయిన్ మరెవ్వరో కాదు దక్ష నాగర్కర్. ఆ మధ్య తేజ సజ్జా, ప్రశాంత్ వర్మల కాంబోలో వచ్చిన జాంబీ రెడ్డి సినిమాలో హీరోయిన్‌గా నటించి మెప్పించిన దక్ష ఆ తర్వాత పలు సినిమాల్లో చిన్నా చితకా పాత్రల్లో కనిపిస్తూ వస్తుంది. ఆ మధ్య నాగార్జున, నాగ చైతన్య సినిమా బంగార్రాజులో ప్రత్యేక పాటలో కనిపించడం ద్వారా మరింత పాపులారిటీని సొంతం చేసుకుంది.

గత ఏడాది లవ్ మి, స్వాగ్ సినిమాల్లో నటించిన ఈ అమ్మడు తాజాగా కొరియన్ కనకరాజు సినిమాలో నటిస్తున్నట్లు తెలుస్తోంది. హీరోయిన్‌గా కాకుండా ఒక ఐటెం సాంగ్‌లో ఈమె కనిపించబోతుందనే వార్తలు వస్తున్నాయి. ఈమధ్య కాలంలో ఐటెం సాంగ్స్‌లో హీరోయిన్స్ నటిస్తున్నారు. ఐటెం సాంగ్స్ చేసిన హీరోయిన్స్‌కి మంచి గుర్తింపు లభిస్తుంది. కనుక దక్ష నాగర్కర్‌కి కచ్చితంగా మంచి స్పందన వచ్చే అవకాశాలు ఉన్నాయి. మేర్లపాక గాంధీ మంచి కాన్సెప్ట్ ఓరియంటెడ్ సినిమాలను చేస్తాడనే టాక్ ఉంది. కనుక ఆయన సినిమా హిట్ అయితే, ఆ సినిమాలోని ఈ పాటకు మంచి రెస్పాన్స్ దక్కితే తప్పకుండా ముందు ముందు ఈ అమ్మడు టాలీవుడ్‌లో ఐటెం సాంగ్స్ ఆఫర్లు దక్కించుకునే అవకాశాలు ఉన్నాయి.

యూవీ క్రియేషన్స్ బ్యానర్‌లో రూపొందుతున్న కొరియన్ కనకరాజు సినిమాలో వరుణ్ తేజ్ లుక్ నుంచి మొదలుకుని ప్రతి ఒక్కటి చాలా విభిన్నంగా ఉంటుందని మేకర్స్ అంటున్నారు. వరుణ్ తేజ్‌లోని కామెడీ యాంగిల్ ను ఎఫ్ 2, ఎఫ్ 3 లో చూసిన ప్రేక్షకులు మరోసారి ఈ సినిమాలో ఆయన కామెడీ యాంగిల్‌ను చూస్తారని సమాచారం అందుతోంది. మాస్ ఆడియన్స్‌ను మెప్పించే విధంగా దక్ష ఐటెం సాంగ్ ఉండబోతుంది. ప్రస్తుతం ఐటెం సాంగ్ షూటింగ్ జరుగుతుందని సమాచారం అందుతోంది. అయితే ఇప్పటి వరకు అధికారికంగా మాత్రం క్లారిటీ రావాల్సి ఉంది. ఈ సినిమాను ఇదే ఏడాదిలో విడుదల చేసే విధంగా మేర్లపాక గాంధీ ప్రయత్నాలు చేస్తున్నాడు.

# పంజాబ్ ఆరో విజయం.. ప్లే ఆఫ్స్ రేసు నుంచి చెన్నై ఔట్





**ఐపీఎల్ 18లో భాగంగా సొంత గడ్డపై చెన్నై సూపర్ కింగ్స్ మరోసారి ఓటమి పాలైంది. పంజాబ్ కింగ్స్ 4 వికెట్ల తేడాతోను సీఎస్కేను చిత్తు చేసింది.**

చెన్నై: ఐపీఎల్ 18లో చెన్నై సూపర్ కింగ్స్ కు మరో హ్యాట్రిక్ ఓటమి. చెపాక్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో సీఎస్కేపై పంజాబ్ కింగ్స్ 4 వికెట్ల తేడాతో గెలుపొందింది. తొలుత బ్యాటింగ్ చేసిన చెన్నై 19.2 ఓవర్లలో 190 పరుగులకు ఆలౌట్ అయింది. సామ్ కరన్ (88; 47 బంతుల్లో 9 ఫోర్లు, 4 సిక్స్‌లు) మెరిశాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన పంజాబ్ 19.4 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ శ్రేయస్ అయ్యర్ (72; 41 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్స్‌లు), ప్రభ్‌సిమ్రన్ సింగ్ (54; 36 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్స్‌లు) అర్ధశతకాలతో వీరవిహారం చేశారు. ప్రియాంశ్ ఆర్య (23), శశాంక్ సింగ్ (23) పరుగులు చేశారు. చెన్నై బౌలర్లలో పతిరన 2, ఖలీల్ అహ్మద్ 2, నూర్ అహ్మద్, జడేజా తలో వికెట్ పడగొట్టారు.

10 మ్యాచ్‌ల్లో ఎనిమిదో ఓటమి చవిచూసిన చెన్నై అధికారికంగా ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించింది. చెపాక్‌లో సీఎస్కేకు వరుసగా ఇది ఐదో ఓటమి. ఐపీఎల్ చరిత్రలో ధోనీ సేన సొంతమైదానంలో వరుసగా ఇన్ని మ్యాచ్‌ల్లో ఓడిపోవడం ఇదే తొలిసారి. ఇక ఈ సీజన్‌లో పంజాబ్‌కు ఇది ఆరో విజయం (10 మ్యాచ్‌ల్లో). ఈ గెలుపుతో పంజాబ్ (13) పాయింట్ల పట్టికలో రెండో స్థానానికి దూసుకెళ్లింది.

చెన్నై బ్యాటర్లలో సామ్‌కరన్ హాఫ్ సెంచరీ చేయగా.. డెవాల్డ్ బ్రెవిస్ (32; 26 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్) ఫర్వాలేదనిపించాడు. మిగతా బ్యాటర్లు చెప్పుకోదగ్గ స్కోర్లు చేయలేదు. షేక్ రషీద్ (11), ఆయుష్ మాత్రే (7), రవీంద్ర జడేజా (17) ఎక్కువసేపు క్రీజులో నిలవకపోవడంతో చెన్నై 48 పరుగులకు 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ దశలో సామ్‌కరన్, బ్రెవిస్ సీఎస్కేను ఆదుకున్నారు. ఈ జోడీ నాలుగో వికెట్‌కు 78 పరుగుల భాగస్వామ్యాన్ని (50 బంతుల్లో) నెలకొల్పింది. బ్రెవిస్‌ను ఒమర్జాయ్ ఔట్ చేశాడు. యాన్సెన్ బౌలింగ్‌లో సామ్ కరన్ ఐదో వికెట్‌గా వెనుదిరిగాడు. చాహల్ 19 ఓవర్‌లో నాలుగు వికెట్లు పడగొట్టాడు. రెండో బంతికి ధోనీ (11) ఔట్ చేశాడు. మూడో బంతికి రెండు పరుగులు రాగా.. తర్వాత దీపక్ హుడా (2), అన్షుల్ కాంబోజ్ (0), నూర్ అహ్మద్ (0) వరుస బంతుల్లో పెవిలియన్‌కు పంపించాడు. దీంతో చాహల్‌కు హ్యాట్రిక్ దక్కింది. ఈ క్రమంలోనే మైదానంలో తనదైన శైలిలో సంబరాలు చేసుకున్నాడు. అర్ష్‌దీప్‌సింగ్ 2, యాన్సెన్ 2, ఒమర్జాయ్, హర్‌ప్రీత్ బ్రార్‌లు చెరో వికెట్ తీశారు.

# పంజాబ్‌తో మ్యాచ్‌లో చెన్నై జట్టు 19.2 ఓవర్లలో 190 పరుగులకు ఆలౌటయ్యింది.



**పంజాబ్‌తో మ్యాచ్‌లో చెన్నై జట్టు 19.2 ఓవర్లలో 190 పరుగులకు ఆలౌటయ్యింది.**

చెన్నైతో జరుగుతున్న మ్యాచ్‌లో పంజాబ్ బౌలర్ యుజ్వేంద్ర చాహల్ హ్యాట్రిక్‌తో మెరిశాడు. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన చెన్నై జట్టు 19.2 ఓవర్లలో 190 పరుగులకు ఆలౌటయ్యింది. చెన్నై బ్యాటర్లలో సామ్ కరన్ (88; 47 బంతుల్లో 9 ఫోర్లు, 4 సిక్స్‌లు) అదరగొట్టాడు. డెవాల్డ్ బ్రెవిస్ (32; 26 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్) ఫర్వాలేదనిపించాడు. షేక్ రషీద్ (11), ఆయుష్ మాత్రే (7), రవీంద్ర జడేజా (17) ఎక్కువసేపు క్రీజులో నిలవకపోవడంతో చెన్నై 48 పరుగులకు 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది.


ఈ దశలో సామ్‌కరన్, బ్రెవిస్ సీఎస్కేను ఆదుకున్నారు. ఈ జోడీ నాలుగో వికెట్‌కు 78 పరుగుల భాగస్వామ్యాన్ని (50 బంతుల్లో) నెలకొల్పింది. యాన్సెన్ బౌలింగ్‌లో సామ్ కరన్ ఐదో వికెట్‌గా వెనుదిరిగాడు. చాహల్ వేసిన 19 ఓవర్‌లో నాలుగు వికెట్లు పడగొట్టాడు. రెండో బంతికి ధోనీ (11) ఔట్ అయ్యాడు. మూడో బంతికి రెండు పరుగులు రాగా.. తర్వాత మూడు బంతులకు దీపక్ హుడా (2), అన్షుల్ కాంబోజ్ (0), నూర్ అహ్మద్ (0) పెవిలియన్‌కు చేరారు. దీంతో చాహల్‌కు హ్యాట్రిక్ దక్కింది. ఈ క్రమంలోనే మైదానంలో తనదైన శైలిలో సంబరాలు చేసుకున్నాడు. అర్ష్‌దీప్‌సింగ్ 2, యాన్సెన్ 2, ఒమర్జాయ్, హర్‌ప్రీత్

# 2025 సీజన్ తర్వాత ఐపీఎల్‌కు ధోనీ రిటైర్మెంట్ ప్రకటించాలి'

**2025 సీజన్ తర్వాత ఐపీఎల్‌కు ధోనీ రిటైర్మెంట్ ప్రకటించాలని ఆస్ట్రేలియా మాజీ ఆటగాడు ఆడమ్ గిల్‌క్రిస్ట్ సూచించాడడు.**

ఐపీఎల్ లో ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన చెన్నై సూపర్ కింగ్స్ ఈ సారి పేలవ ప్రదర్శన చేస్తోంది. సీఎస్కే అన్ని విభాగాల్లో విఫలమవుతూ ప్లే ఆఫ్స్ రేసులో చాలా వెనుకబడిపోయింది. ఇప్పటివరకు 9 మ్యాచ్‌లు ఆడి రెండే విజయాలు సాధించింది. మిగిలిన ఐదు మ్యాచ్‌ల్లో గెలిచినా సీఎస్కే పాయింట్ల పట్టికలో టాప్ 4లో నిలిచే అవకాశాలు లేవు. గాయం కారణంగా కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ ఐదు మ్యాచ్‌ల తర్వాత సీజన్ మొత్తానికి దూరం కావడం, ఉన్న ఆటగాళ్లు నిలకడగా ఆడకపోవడం వల్ల చెన్నై ఇబ్బందిపడుతోంది. తిరిగి కెప్టెన్సీ పగ్గాలు అందుకున్న ధోనీ కూడా పెద్దగా రాణించట్లేదు. ఈ సీజన్‌లో 98 బంతులు ఎదుర్కొన్న ధోనీ.. 140 పరుగులు మాత్రమే చేశాడు. ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియా మాజీ ఆటగాడు ఆడమ్ గిల్‌క్రిస్ట్ ధోనీ గురించి మాట్లాడాడు. 2025 సీజన్ తర్వాత ఐపీఎల్‌కు ధోనీ రిటైర్మెంట్ ప్రకటించాలని సూచించాడు.

'ధోనీ ఇప్పటికే తాను సాధించాల్సిందంతా సాధించేశాడు. ఆటపరంగా అతను ఇంకా నిరూపించుకోవాల్సింది ఏమీ లేదు. అయితే, ఏం చేయాలన్నది మాత్రం అతని ఇష్టమే. కానీ, నా అభిప్రాయం ప్రకారం జట్టు అవసరాల దృష్ట్యా వచ్చే ఏడాది అతను ఆడాల్సిన అవసరం లేదు. ఐ లవ్ యూ ఎం ఎస్. నువ్వొక ఛాంపియన్‌వి. ఐకాన్‌వి' అని గిల్‌క్రిస్ట్ పేర్కొన్నాడు. వచ్చే సీజన్‌కు ముందు జట్టులో మార్పులు చేయాల్సిన అవసరం ఉందన్నాడు. ధోనీతోపాటు షేక్ రషీద్, డేవాన్ కాన్వే, దీపక్ హుడాలను పక్కనపెట్టాలని గిల్‌క్రిస్ట్ సూచించాడు. ఇక, ఐపీఎల్ 2025 సీజన్‌లో దిశ ముగిసేసరికి పాయింట్ల పట్టికలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ముంబయి ఇండియన్స్ టాప్ 2లో నిలుస్తాయని విశ్వాసం వ్యక్తం చేశాడు.



# ఐపీఎల్2025 నుంచి మాక్స్‌వెల్ ఔట్.



ఐపీఎల్2025లో ఆస్ట్రేలియా స్టార్ ఆల్‌రౌండర్, పంజాబ్ కింగ్స్ ఆటగాడు గ్లెన్ మాక్స్‌వెల్ ప్రయాణం ముగిసింది. చేతి వేలి గాయం కారణంగా ఈ ఏడాది సీజన్ మధ్యలోనే మాక్స్‌వెల్ వైదొలిగాడు. ప్రాక్టీస్ సెషన్‌లో మాక్స్‌వెల్ చేతి వేలికి ఫ్రాక్చర్ అయింది.

ఈ విషయాన్ని సీఎస్‌కేతో మ్యాచ్ సందర్భంగా పంజాబ్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ ధ్రువీకరించాడు. టాస్ సమయంలో అయ్యర్ మాట్లాడుతూ.. దురదృష్టవశాత్తూ మాక్స్‌వెల్ చేతి వేలికి ఫ్రాక్చర్ అయింది. నిజంగా మాకు ఇది గట్టి ఎదురుదెబ్బ. అతడి స్థానాన్ని ఎవరితో భర్తీ చేయాలన్నది ఇంకా నిర్ణయించలేదు అని పేర్కొన్నాడు.

మాక్స్‌వెల్ ప్రస్తుతం జట్టుతో పాటు ఉన్నప్పటికి త్వరలోనే తన స్వదేశానికి పయనం కానున్నట్లు తెలుస్తోంది. కాగా ఈ ఏడాది సీజన్‌లో మాక్స్‌వెల్ దారుణ ప్రదర్శన కనబరిచాడు. బౌలింగ్‌లో ఒక ట్రెండు వికెట్లు పడగొట్టినప్పటికి, బ్యాటింగ్‌లో మాత్రం పూర్తిగా తేలిపోయాడు. మాక్స్‌వెల్ 6 ఇన్నింగ్స్‌లలో 8.00 సగటు కేవలం 48 పరుగులు మాత్రమే చేశాడు.

# అతడిపై అంత దృష్టి వద్దు



మెరుపు సెంచరీతో సంచలనం సృష్టించిన 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీపైనే ఇప్పుడు చర్చంతా. రాజస్థాన్ కోచ్ రాహుల్ మాత్రం జనం దృష్టి నిరంతరం అతడిపై ఉండకూడదని కోరుకుంటున్నాడు.

దిల్లీ: మెరుపు సెంచరీతో సంచలనం సృష్టించిన 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీపైనే ఇప్పుడు చర్చంతా. రాజస్థాన్ కోచ్ రాహుల్ మాత్రం జనం దృష్టి నిరంతరం అతడిపై ఉండకూడదని కోరుకుంటున్నాడు. కానీ అది తన నియంత్రణలో లేనిదని అన్నాడు. ''ప్రజల దృష్టి నుంచి పూర్తిగా అతణ్ని తప్పించడం సాధ్యం కాదు. జనం అతడి గురించి చేసే చర్చలను నేను నియంత్రించలేను. నేను విలేకరుల ముందుకొస్తే ప్రశ్నలన్నీ వైభవ్ గురించే అడుగుతున్నారు'' అని అన్నాడు. అందరూ వైభవ్‌నే ఆసక్తిగా చూస్తున్న నేపథ్యంలో అతణ్ని కాపాడడమెలా అన్న ప్రశ్నకు ద్రవిడ్ స్పందించాడు. ''ఈ పరిస్థితి వైభవ్‌కు సవాలుతో కూడుకున్నదే. అదే సమయంలో ఉత్తేజం కూడా కలుగుతుంది. అతడిపై మనం ఎక్కువ దృష్టి సారించకూడదన్నది నా ఉద్దేశం. కానీ అలా జరగదని చెప్పలేం. అది జరుగుతుందని గుర్తించి.. అతడికి మద్దతివ్వాలి'' అని అన్నాడు. వైభవ్‌ను ప్రత్యేకంగా నిలుపుతున్నదేంటి అన్న ప్రశ్నకు బదులిస్తూ.. ''అతడి నిర్భీతి, ఏ పరిస్థితుల్లోనూ సంయమనం కోల్పోకపోవడం నన్ను ఆకట్టుకున్నాయి. సాధారణంగా ఇంత చిన్న వయసు వారిలో ఆ లక్షణాలు కనపడవు. అతడు చాలా రకాల షాట్లు ఆడగలడు. ముందు ముందు ఇంకా మెరుగుపడతాడు'' అని ద్రవిడ్ చెప్పాడు.

**వైభవ్ ప్రతిభావంతుడే.. కానీ...**

మదన్‌లాల్: కెరీర్‌లో ముందుకు సాగాలంటే ప్రతిభ ఒక్కటే సరిపోదని రాజస్థాన్ రాయల్స్ యువ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీని ఉద్దేశించి భారత మాజీ ఆల్‌రౌండర్ మదన్‌లాల్ అన్నాడు. క్రమశిక్షణ, ఏకాగ్రత కూడా అవసరమని సూచించాడు. ''వైభవ్ ప్రతిభావంతుడు. కేవలం ప్రతిభతోనే విజయం సాధించలేం. ఏకాగ్రత, క్రమశిక్షణ, కష్టపడి పనిచేయడం తప్పనిసరి. ఈ ప్రక్రియ సరిగ్గా ఉంటే అతను అత్యున్నత శిఖరాలను అధిరోహిస్తాడు. వైభవ్ లాంటి కుర్రాడిని నేనెప్పుడూ చూడలేదు. చాలా చిన్న వయసులో మాపై ఆడిన సచిన్ తెందుల్కర్ రంజీ ట్రోఫీ సెమీ ఫైనల్లో 80 పరుగులు సాధించాడు. ఆ తర్వాత విరాట్ కోహ్లి వచ్చాడు. అతను ఇప్పటికీ ఆడుతున్నాడు. ప్రస్తుతం వైభవ్ గురించి ప్రతి ఒక్కరు మాట్లాడుకుంటున్నారు. అతనికి సూపర్ స్టార్ లక్షణాలన్నీ ఉన్నాయి. దేవుడిచ్చిన ప్రతిభ అది. దాన్ని ఎలా ఉపయోగించుకుంటాడన్నదే కీలకం. నిజాయతీ, క్రమశిక్షణ, ఎదుగుదల చాలా ముఖ్యమైనవి. కుటుంబం మద్దతు కూడా. తల్లిదండ్రుల క్రమశిక్షణ, మద్దతు అదనపు ప్రేరణను ఇస్తుంది'' అని మదన్‌లాల్ వివరించాడు..

# అప్పుడే రిటైరవ్వాలని అనుకున్నా

**తన వందో టెస్టు తర్వాత రిటైర్మెంట్ గురించి ఆలోచించినా.. ఆస్ట్రేలియా పర్యటన మధ్యలో నిర్ణయం తీసుకున్నట్లు భారత మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ తెలిపాడు.**

దిల్లీ: తన వందో టెస్టు తర్వాత రిటైర్మెంట్ గురించి ఆలోచించినా.. ఆస్ట్రేలియా పర్యటన మధ్యలో నిర్ణయం తీసుకున్నట్లు భారత మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ తెలిపాడు. ''నిజాయతీగా చెప్పాలంటే 100వ టెస్టు (2024 మార్చి ధర్మశాల) తర్వాత రిటైరవ్వాలని అనుకున్నా. కానీ బాగా ఆడుతున్నా.. వికెట్లు తీస్తున్నా. పరుగులు సాధిస్తున్నా కదా సొంతగడ్డపై ఒక అవకాశం తీసుకుందామని భావించా. చెన్నైలో బంగ్లాదేశ్‌తో టెస్టులో ముగించేవాడినే. అయితే ఆ మ్యాచ్‌లో ఆరు వికెట్లు తీసి, సెంచరీ సాధించా. బాగా ఆడుతున్నప్పుడు వీడ్కోలు పలకడం చాలా కష్టం. కాబట్టి అలాగే కొనసాగా. న్యూజిలాండ్ చేతిలో సిరీస్ కోల్పోయాం. ఒకదాని తర్వాత ఒకటి ఆడుతూనే ఉన్నా. ఆస్ట్రేలియా వెళ్దామని అనుకున్నా. అక్కడేం జరుగుతుందో చూద్దామని భావించా. గత ఆసీస్ పర్యటనలో అద్భుతంగా రాణించడమే ఇందుకు కారణం. ఆడితే బాగుంటుందని అనిపించింది. సరదగా గడుపుతున్నా. కానీ ఎక్కువగా మైదానంలో ఉంటుండటంతో మానసికంగా, శారీరకంగా నన్ను నిరుత్సాహపరిచిన అంశం కుటుంబానికి సమయం ఇవ్వకపోతుండటమే. పెర్త్ టెస్టులో అవకాశం రాకపోయేసరికి ఇక సమయం వచ్చిందనే నిర్ణయానికి వచ్చా'' అని అశ్విన్ పేర్కొన్నాడు.